


# నవభూమి

## జిల్లా అనుబంధం

03 మే,2025 శనివారం పేజీలు:9

www.epaper.navabhoomi.in


# విపత్తు నష్ట నివారణకు ముందస్తు కార్యాచరణ ప్రణాళిక చేయాలి

6

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- అన్ని శాఖల సమన్వయంతో ముందస్తు చర్యలు చేపట్టాలి
- విపత్తు నిర్వహణపై పోలీస్ కమిషనర్ సునీల్ దత్‌తో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్

**ఖమ్మం నవభూమి బ్యూరో, మే 2:** విపత్తుతో ఆస్తి, ప్రాణ నష్టం వాటిల్లకుండా ముందస్తు కార్యాచరణ ప్రణాళికా చేపట్టాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు.
శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో పోలీస్ కమీషనర్ సునీల్ దత్ తో కలిసి, విపత్తు నిర్వహణపై రెవెన్యూ, ఇర్రిగేషన్, పంచాయతీ రాజ్, మునిసిపల్ తదితర శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. రాబోయే వర్షాకాలంలో భారీ వర్షాలు, వరదల పట్ల ముందస్తు సన్నద్ధతపై కలెక్టర్ అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, విపత్తుల పట్ల ముందస్తు ఏర్పాట్లతో అధికారులు హెడ్ క్వార్టర్స్ లో ఉంటూ, సన్నద్ధంగా ఉండాలన్నారు. సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి ప్రజలకు కష్టం కలగకుండా జాగ్రత్తలు చేపట్టాలన్నారు. వర్షాలు వచ్చినప్పుడు ముంపు ప్రాంతాలు, ప్రమాదకర నీటి వనరుల పట్ల ముందస్తుగా మ్యాపింగ్ చేసుకొని తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మండల,మునిసిపాలిటీ స్థాయిలో వారి, వారి పరిధిలో ఎక్కడ ప్రజలకు ఇబ్బందులు కలుగుతాయో గుర్తించి, వాటిని సరిదిద్దాలన్నారు. శిథిలావస్థకు చేరిన ఇండ్లలో ఉన్న వారిని ముందురోజు సురక్షిత ప్రాంతానికి చేర్చాలని, ఇందుకు ప్రతి గ్రామంలో ఒక భవనాన్ని గుర్తించి సిద్ధంగా ఉంచాలన్నారు. ప్రతి మురికికాల్వను ప్రారంభం నుండి తుది వరకు పరిశీలించి, పడ్డ వర్షం బయటకు వెళ్తుందా చూడాలని, ప్రతి మురికికాల్వకు డిసిల్టింగ్ చేసి, ఎక్కడా నీరు ఆగకుండా వుండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.

ఆపద మిత్ర క్రింద యువతి, యువకులను గుర్తించి విపత్తు నిర్వహణపై శిక్షణ ఇచ్చినట్లు, జిల్లాలో గ్రామీణ ప్రాంతాల్లో 139, పట్టణ ప్రాంతాల్లో 161 మంది యువతను ఆపద మిత్ర క్రింద ఎంపిక చేసి 10 రోజుల క్లాస్ రూమ్ శిక్షణ, క్షేత్ర శిక్షణ ఇచ్చి, వైద్య పరీక్షలు చేపట్టి వారికి ఫిట్ నెస్ పరీక్షలు చేసి, జీవిత భీమ చేయించినట్లు తెలిపారు. గ్రామ స్థాయి నుండిఅధికారులు, ఆపదమిత్ర, ఫిషర్ మెన్, ఈతగాళ్లతో వాట్సాప్ గ్రూప్ ఏర్పాటుచేసి సమాచారం అందిపుచ్చుకొనేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.

ప్రతి గ్రామం/వార్డు లో పోర్టబుల్ మైక్ సెట్ సిద్ధం చేసుకోవాలని, విపత్తు సమయంలో ప్రజలను అప్రమత్తం చేయడానికి వినియోగించేలా ఉంచాలని అన్నారు. ఇది వరకే మైక్ సెట్ ఉన్నచోట, వాటి పనితీరు చూసి, బ్యాటరీ, ప్రత్యామ్నాయ పవర్ సప్లయ్ కి చర్యలు చేపట్టి, ఉపయోగానికి సిద్ధం చేయాలన్నారు. పారిశుద్ధ్య వాహనాల లో సైతం రికార్డు సమాచారం ప్రచారానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. గ్రామం/వార్డ్ వారీగా ప్రభావిత ప్రజలను సురక్షిత ప్రదేశాలకు తరలింపుకు పునరావాస కేంద్రాల గుర్తింపు చేసి, కావాల్సిన దుప్పట్లు, తదితర సామాగ్రి సిద్ధం చేయాలన్నారు. ప్రతివారం ఆయా సామాగ్రి పరిస్థితిని తనిఖీ చేయాలని, పాడవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ముఖ్యమైన డాక్యుమెంట్లు, విలువైన సామాగ్రిని 15 జూన్ నుండే ప్యాకింగ్ చేసుకొని, అత్యవసర పరిస్థితుల్లో



వెంటనే తరలింపుకు సిద్ధంగా ఉంచుకునేలా ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని ప్రమాదకర మేజర్ రోడ్లను ముందస్తుగా ఆర్టీసీ బస్సులతో బ్లాక్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని, పర్యాటకులను ప్రమాదకర ప్రదేశాల్లో ఉండకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. గ్రామం, మండల వారీగా అనుభవజ్ఞులైన ఫిషర్ మెన్, గజ ఈతగాళ్ల జాబితా ఇవ్వాలని, వీరికి గల పడవలు, తెప్పల వివరాలు పొందుపర్చాలని కలెక్టర్ అన్నారు. విపత్తులను ఎదుర్కోవడానికి జూన్ 15 నుండి సెప్టెంబర్ 15 వరకు వీరిని తహశీల్దార్ల ఆధీనంలో ఉంచేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఎస్డీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్ దళాలను కలెక్టరేట్ వద్ద సిద్ధంగా ఉంచాలన్నారు. టూరిజం, ఫిషర్ మెన్ ల వద్ద గల పడవలకు తనిఖీలు చేసి, ఇంధనంతో అన్ని రకాలుగా సిద్ధపర్చాలనీ అన్నారు. విద్యుత్ శాఖ అప్రమత్తంగా ఉండి ముంపు ప్రాంతాల్లో ఉన్న మేజర్ టవర్ లకు ఏమైనా ఇబ్బందులు కలిగే సూచనలు ఉన్నచోట ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. జిల్లా కేంద్రాల్లో 1077 నెంబర్ తో కంట్రోల్ రూమ్ పనిచేస్తుందని, ఇందుకై సమర్థ సూపరింటెండెంట్ ని బాధ్యునిగా చేసి, కావాల్సిన అధికారులను నియమించాలన్నారు. మండల కేంద్రాల్లో ల్యాండ్ లైన్ ఫోన్లను క్రియాశీలం చేసి, కంట్రోల్ రూం ల ఏర్పాటు చేయాలన్నారు. సమావేశంలో పోలీస్ కమీషనర్ సునీల్ దత్ మాట్లాడుతూ, గత అనుభవం దృష్ట్యా ఏం జరిగింది, ఏం చేసాం, ఏం చేయాలనే ఆలోచన చేయాలన్నారు. ప్రతి శాఖ నుండి విపత్తు నిర్వహణకు ఒక నోడల్ అధికారిని నియమించాలన్నారు. స్థానిక అధికారులు, నాయకులకు అవగాహన కల్పించి, అత్యవసర సమయాల్లో ప్రజలకు చేసే సేవల్లో అంతరాయం కలగకుండా చూడాలన్నారు. లోతట్టు ప్రాంతాలను గుర్తించి, ముందస్తు చర్యలు తీసుకోవాలని అన్నారు. పోలీస్ శాఖ నుండి విపత్తు ఎదుర్కోవడానికి టీములను సిద్దం చేసి శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. పోయిన సంవత్సరం ఉహించకుండా వరదలు వచ్చాయని, ఈసారి ముందస్తుగా పటిష్ట కార్యాచరణతో ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండాలని పోలీసు కమీషనర్ అన్నారు. సమావేశంలో ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య మాట్లాడుతూ, డిఆర్ఎఫ్ టీములను డివిజన్ల వారిగా విభజించి సిద్ధంగా ఉంచినట్లు తెలిపారు. నాలా/డ్రెయిన్ల క్లియర్ కు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. గత వరదల నుండి ఎంతో నేర్చుకున్నట్లు, నష్టం జరగకుండా అన్ని ముందస్తు జాగ్రత్తలు చేపట్టనున్నట్లు తెలిపారు.

# భూ భారతి చట్టం రూల్స్ ప్రకారం దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు

2

- రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి
- మే నెల చివరి వరకు ప్రతి దరఖాస్తు క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలి
- ప్రభుత్వం అందించే ఇందిరమ్మ ఇండ్లు అర్హులైన నిరుపేదలకు కేటాయించాలి
- నీట్ యు.జి. ప్రవేశ పరీక్ష సజావుగా నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలి
- భూ భారతి చట్టం రెవెన్యూ సదస్సుల దరఖాస్తుల పరిష్కారం, ఇందిరమ్మ ఇండ్లు, నీట్ ప్రవేశ పరీక్ష ల నిర్వహణపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి పొంగులేటి, సి.ఎస్






**ఖమ్మం నవభూమి బ్యూరో, మే 2:** భూ భారతి చట్టం రూల్స్ ప్రకారం ప్రజల నుండి వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. శుక్రవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖామాత్యులు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు, సిసిఎల్ఏ కమీషనర్ నవీన్ మిట్టల్ లతో కలిసి భూ భారతి చట్టం, రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తుల పరిష్కారం, ఇందిరమ్మ ఇండ్లు, నీట్ యు.జి. ప్రవేశ పరీక్షల నిర్వహణపై జిల్లా కలెక్టర్లు, రెవెన్యూ డివిజన్ అధికారులు, తహసీల్దార్లు, సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, పోలీస్ కమిషనర్ సునీల్ దత్, అదనపు కలెక్టర్లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ పైలెట్ ప్రాజెక్టు క్రింద చేపట్టిన 4 మండలాల్లో రెవెన్యూ సదస్సుల్లో భూ సమస్యలపై ప్రజల నుంచి 12 వేల 759 దరఖాస్తులు వచ్చాయని, భవిష్యత్తులో జరిగే రాష్ట్ర వ్యాప్త రెవెన్యూ సదస్సులలో ఎక్కువ మొత్తంలో దరఖాస్తులు వచ్చే అవకాశం ఉందని అన్నారు. గ్రామాల్లో ప్రజల వద్దకు వెళ్లి సమస్యలు పరిష్కరిస్తే ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందని అన్నారు. భూ భారతి చట్టంలో దరఖాస్తు చేసుకునే సమయంలో సరిగ్గా దరఖాస్తు నమోదు అయ్యేలా హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని అన్నారు. ప్రభుత్వ భూములలో పొజిషన్ ఉన్న రైతుల దరఖాస్తులు క్షుణ్ణంగా పరిశీలించాలని, భూమి లేని నిరుపేదలు పోజిషన్ లో ఉంటే వారికి పట్టాలు ఇచ్చేందుకు ముఖ్యమంత్రితో చర్చించి సానుకూలంగా నిర్ణయం తీసుకుంటామని మంత్రి తెలిపారు. పట్టాలు ఉండి పొజిషన్ లో లేని దరఖాస్తులను కూడా పరిశీలించాలని అన్నారు. హై కోర్టు నుంచి అనుమతి రాగానే సాదా బైనామా దరఖాస్తులు పరిష్కారం చేయాలని, దీనికి అవసరమైన కార్యాచరణ పూర్తి చేయాలని మంత్రి సూచించారు. భూ సర్వేకు సంబంధించిన సమస్యలు, ఆర్.ఎస్.ఆర్. ఎక్సెస్ సమస్యలు పరిష్కరించాలని, భూ సేకరణ క్రింద ప్రభుత్వం సేకరించిన భూముల రికార్డులు అప్ డేట్ చేయాలని మంత్రి కలెక్టర్ లను ఆదేశించారు. మే నెల చివరి వరకు రెవెన్యూ సదస్సులో వచ్చిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి తప్పులు లేకుండా పరిష్కారం చూపాలని మంత్రి తెలిపారు. పైలట్ ప్రాజెక్టు జిల్లాలు మినహాయించి మిగిలిన జిల్లాలలో ఒక మండలాన్ని పైలట్ గా తీసుకొని గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించి భూ సమస్యలపై ప్రజల నుంచి దరఖాస్తులు తీసుకొనుటకు చర్యలు చేపట్టాలని మంత్రి సూచించారు

## ప్రతి పాఠశాలలో ఇంకుడు గుంత: కొత్తగూడెం ఎంఈఓ డాక్టర్ ప్రభు దయాల్



**కొత్తగూడెం మే 2 నవభూమి ప్రతినిధి:** కొత్తగూడెం మండల సకల ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయుల ప్రత్యేక సమావేశం శుక్రవారం మండల రిసోర్స్ కేంద్రంలో నిర్వహించబడింది. కొత్తగూడెం మండలం నుండి పదవ తరగతి పరీక్షలకు 783 మంది విద్యార్థులు హాజరుకాగా 693 మంది ఉత్తీర్ణత సాధించి 89 శాతం ఉత్తమ ఫలితాలను నమోదు చేసినందున హెచ్ఎం, ఉపాధ్యాయ బృందంనకు ఎంఈఓ డాక్టర్ ఎం ప్రభుదయాల్ అభినందనలు తెలిపారు. జిల్లా కలెక్టర్ వారి ఆదేశముల ప్రకారం ప్రతి పాఠశాలలో ఇంకుడు గుంత ఈనెల 10లోపు నిర్మించేలా ప్రణాళికలు సిద్ధం చేశారు. వర్షపునీరు వృధా కాకుండా భూగర్భ జలాలు అభివృద్ధి చెందుతాయని తెలిపారు. కనుక విధిగ ఇంకుడు గుంతలను ఏర్పాటు చేయాలని సూచించారు. మండలంలో గల సకల ప్రభుత్వ పాఠశాలలకు గత నెల పదవ తేదీన ఏకరూప దుస్తుల క్లాత్ వచ్చిన వెంటనే స్వయం సహాయక బృందాలకు ఇచ్చినట్లు, అట్టి కుట్టు పనిలో పరిస్థితులను గమనించాలన్నారు. 5వ తేదీ సోమవారం నుండి ఎంపిక చేసిన ఉన్నత పాఠశాలలో ఉదయం 8 గంటల నుండి 11 వరకు సమ్మర్ క్యాంప్ లు నిర్వహించనున్న మేర అందరూ విద్యార్థులు హాజరగునట్లు చూడాలన్నారు. పాఠశాలలో నమోదు పెంచేలా తగు ప్రణాళికలను సిద్ధం చేసుకోవాలన్నారు. వృక్ష సంపద పెంపునకు జిల్లా కలెక్టర్ సూచించిన అంశాలను పాటించాలన్నారు. ఈ ప్రత్యేక సమావేశంలో హెచ్ఎంలు, సిఆర్పిలు, ఎంఆర్సి సిబ్బంది పాల్గొన్నారు

## విలువలతో కూడిన విద్య నేర్పండి

### విశ్వశాంతి విద్యార్థులకు సీఐ అభినందన



**సత్తుపల్లి, నవభూమి, మే 2 :** పదవ తరగతి పరీక్షా ఫలితాలలో అత్యుత్తమ మార్కులు సాధించిన విశ్వశాంతి విద్యార్థులను సత్తుపల్లి పట్టణ సిఐ తెల్లబోయిన కిరణ్ అభినందించారు. వారిలో అర్షియా ( 569), గీతాశ్రీ (558), అపర్ణ(556), యోచిత (550) ఉన్నారు. విశ్వశాంతి లో జరిగిన అభినందన కార్యక్రమంలో సీఐ కిరణ్ ముఖ్య అతిథిగా మాట్లాడుతూ... విలువలతో కూడిన విద్యను అందించాలని సూచించారు. విద్యార్థుల కృషికి తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ప్రోత్సాహం తోడైతే వారు భవిష్యత్తులో ఉన్నతంగా రాణిస్తారని పేర్కొన్నారు. సమయాన్ని సద్వినియోగం చేసుకుంటూ కృషి , పట్టుదలతో శ్రమిస్తే ఆశించిన లక్ష్యాన్ని చేరుకోవచ్చని అన్నారు. కొద్దిమంది విద్యార్థులతో ఉన్నత ఫలితాలు సాధించడం అభినందనీయం అన్నారు. విశ్వశాంతి ప్రిన్సిపల్ పసుపులేటి నాగేశ్వరరావు మాట్లాడుతూ... మొత్తం 18 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా వారిలో 12 మంది 500 పైగా మార్కులు సాధించారని అన్నారు. 100% శాతం ఉత్తీర్ణతతో పాటు 67% మంది విద్యార్థులు 500 కు పైగా మార్కులు సాధించినట్లు తెలిపారు. కార్యక్రమంలో విశ్వశాంతి యాజమాన్యం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## భూ భారతి చట్టం రూల్స్ ప్రకారం

# దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు






**(1 వ పేజీ తరువాయి)** అటవీ భూముల వివాదాల పరిష్కారానికి కూడా కృషి చేయాలని అన్నారు ప్రభుత్వం అందించే ఇందిరమ్మ ఇండ్లు అర్హులైన నిరుపేదలకు కేటాయించాలని, ఇందిరమ్మ కమిటీల నుంచి వచ్చిన లబ్ధిదారుల జాబితాను అధికారులు క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం చెక్ లిస్ట్ రూపొందించుకొని అర్హులైన తుది జాబితాను తయారు చేయాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి అవసరమైన ఇసుక లబ్ధిదారులకు ఉచితంగా అందించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. బేస్మెంట్ పూర్తి చేసుకున్న ఇళ్లకు ఇటీవలే లక్ష రూపాయలు విడుదల చేశామని, ఇంటి నిర్మాణాలలో పురోగతి రావాలని, కలెక్టర్లు హౌసింగ్ శాఖపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. హౌసింగ్ కోసం ప్రత్యేకంగా ప్రతి మండలానికి అసిస్టెంట్ ఇంజనీర్లను ప్రభుత్వం కేటాయిస్తుందని అన్నారు. ప్రతి రోజు ఇంచార్జి మంత్రులతో సమన్వయం చేస్తూ అర్హుల జాబితా ప్రకటించి ఇంటి నిర్మాణ పనులు ప్రారంభించి గ్రౌండ్ చేయాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం క్రింద వార్తాపత్రికల్లో వచ్చే వ్యతిరేక వార్తలకు ఎప్పటికప్పుడు రిజై%శీ%డర్ లు జారీ చేయాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతి వివరాలు ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో నమోదు చేయాలని, ప్రజలకు చెల్లింపులు సకాలంలో అందుతుందని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న లిరాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణా రావు మాట్లాడుతూలి భూ భారతి చట్టం పైలెట్ ప్రాజెక్టు క్రింద వచ్చిన దరఖాస్తులను చట్టం ప్రకారం పరిష్కరించాలని సూచించారు. అధికారులు అందుబాటులో ఉన్న సమయాన్ని దృష్టిలో ఉంచుకొని దరఖాస్తుల స్క్రూటిని మార్గం సుగమం చేయాలని అన్నారు. జిల్లా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించి భూ భారతి దరఖాస్తుదారుల సమస్యల పరిష్కారం చేపట్టాలని అన్నారు. పేదలకు ప్రభుత్వం అందించే శాశ్వత ఆస్తి ఇందిరమ్మ ఇండ్లని, ఇది ప్రభుత్వానికి అత్యంత ప్రతిష్ఠాత్మకమైన కార్యక్రమం అని, అర్హుల జాబితా ఎంపిక చేయడం చాలా కీలకం అవుతుందని, అనర్హులకు పథకం అందితే ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందని అధికారులు పూర్తి స్థాయిలో అప్రమత్తంగా ఉండాలని సి.ఎస్. తెలిపారు. నీట్ యూ.జి. ప్రవేశ పరీక్షలపై సి.ఎస్. మాట్లాడుతూ, గతంలో జరిగిన ఎటువంటి పొరపాట్లు పునఃరావృతం కాకుండా జాగ్రత్తగా చర్యలు తీసుకోవాలని సిఎస్ కలెక్టర్లకు సూచించారు. నీట్ యు.జి. ప్రవేశ పరీక్ష పకడ్బందీగా నిర్వహించాలని, ఏర్పాట్లలో ఎక్కడా లోటు రాకుండా చూసుకోవాలని అన్నారు. నీట్ యు.జి. ప్రవేశ పరీక్షకు జిల్లా స్థాయిలో చేస్తున్న ఏర్పాట్ల గురించి అభ్యర్థులకు తెలిసే విధంగా పత్రికల, మీడియా ద్వారా ప్రచారం కల్పించాలని అన్నారు. పరీక్ష కేంద్రాలకు విద్యార్థులు ముందుగానే సకాలంలో చేరుకునేలా అవసరమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ నేలకొండపల్లి మండలంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులలో 23 రెవెన్యూ గ్రామాల నుంచి 3 వేల 224 దరఖాస్తులు వచ్చాయని, వీటిలో 1264 సాదా బైనమా దరఖాస్తులు వచ్చాయని, కటాఫ్ తేదీ 2 జూన్ 2014 తర్వాత 700 మంది, కటాఫ్ తేదీ లోపు ఉన్న దరఖాస్తులు 564 ఉన్నాయని, వీటిలో 264 ఆన్ లైన్ దరఖాస్తులు చేసుకున్నారని, క్షేత్రస్థాయి తనిఖీలలో 30 మంది మాత్రమే ఫీల్డ్ లో ఉన్నారని తెలిపారు. పొజిషన్ లో ఉండి లింక్ డాక్యుమెంట్ ఉంటే సాదా బైనామా దరఖాస్తులు పరిష్కారం అవుతాయని రైతులకు అవగాహన కల్పించామని తెలిపారు. సాధా బైనామా దరఖాస్తులు కాకుండా వచ్చిన 1675 దరఖాస్తులలో సర్వే నెంబర్, విస్తీర్ణం తప్పు దరఖాస్తులు అధికంగా ఉన్నాయని, వీటిలో ఇప్పటి వరకు 900 దరఖాస్తుల స్క్రూటిని పూర్తయిందని అన్నారు. అసైన్డ్ భూములు సమస్యలు 94 వచ్చాయని కలెక్టర్ తెలిపారు. నేలకొండపల్లి మండలంలో 7 బృందాలతో భూ సర్వే కు ప్రణాళిక సిద్ధం చేశామని, 20 రోజుల వ్యవధిలో సర్వే చేసి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని అన్నారు. రైతుల నుంచి సానుకూలంగా స్పందన వస్తుందని అన్నారు. ఈ వీడియో సమావేశంలో ఎస్డీసి ఎం. రాజేశ్వరి, ఆర్డీఓలు నరసింహా రావు, ఎల్. రాజేందర్, హౌసింగ్ ఈ.ఈ. భూక్యా శ్రీనివాస్, డీపీఓ ఆశాలత, ఏడి సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ శ్రీనివాసులు, డివిజనల్ పంచాయతీ అధికారి రాంబాబు, నేలకొండపల్లి మండల తహసీల్దార్ వెంకటేశ్వర్లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు

## 70 లక్షల మొక్కలు నాటడమే వన మహోత్సవ లక్ష్యం

■ కలెక్టర్ జితేష్ వి. పాటిల్



**కొత్తగూడెం మే 2 నవభూమి ప్రతినిధి:** 2025-26 వన మహోత్సవంలో భాగంగా 70 లక్షల మొక్కలు నాటడమే లక్ష్యమని కలెక్టర్ జితేష్ పాటిల్ అన్నారు. శుక్రవారం ఐ డి ఓ సి లో అన్ని శాఖల అధికారులతో వనమహోత్సవం పై ఐటీడీఏ పీవో రాహుల్, అటవీశాఖాధికారి కృష్ణ గౌడ్ తో కలిసి కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలో పచ్చదనం పెంచాలని లక్ష్యంతో ప్రభుత్వం ఏటా మొక్కలు పెంచే కార్యక్రమాన్ని చేపడుతుందని, దీనిలో భాగంగా అన్ని శాఖలకు లక్ష్యాలను నిర్దేశించారు. ఈ ఏడాది వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా రైతులకు, ఇంటి ఆవరణ, రహదారుల వెంట, కెనాల్ బండ్ ప్లాంటేషన్ చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. అత్యధికంగా జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖకు 30 లక్షల మొక్కలు, టీ జి ఎఫ్ డి సి శాఖకు 12 లక్షల మొక్కలు, అటవీశాఖ 10 లక్షలు, సింగరేణి 10 లక్షలు, ఉద్యానవన శాఖ 5.7 లక్షలు, వ్యవసాయ శాఖ 5 లక్షలు, ఇరిగేషన్ 2 లక్షల మొక్కలు నాటాలని లక్ష్యాలను నిర్దేశించారు. వన మహోత్సవంలో భాగంగా నాటే మొక్కలు ఎక్సైజ్ శాఖ అధికారులు తాటి, ఈత చెట్లను నాటాలన్నారు. వ్యవసాయ శాఖ అధికారులు మునగ మొక్కలు, అటవీశాఖ వెదురు మొక్కలు, విద్యాశాఖ అధికారులు అన్ని పాఠశాలల్లో ఔషధ మొక్కలు అయినటువంటి తులసి, కరివేపాకు, ఉసిరి, మునగ, వెలగ మొక్కలను నాటాలన్నారు. ఇరిగేషన్ అధికారులు జిల్లావ్యాప్తంగా ఉన్న కెనాల్ బండ్ ప్లాంటేషన్ లో సుబాబులు, వట్టివేర్లు మొక్కలు నాటాలన్నారు. ఆసక్తి గల రైతులకు అటవీ శాఖ నర్సరీలలో టేకు, ఎర్రచందనం, వెదురు మొక్కలు అందుబాటులో ఉన్నాయని అటవీ శాఖ అధికారి కృష్ణ గౌడ్ తెలిపారు. అన్ని శాఖల అధికారులు వారికి నిర్దేశించిన లక్ష్యాలను సాధించటానికి ఖచ్చితమైన ప్రణాళికను రూపొందించుకోవాలని, వారికి కావలసిన మొక్కలను గ్రామీణ అభివృద్ధి సంస్థ నర్సరీ నుండి తీసుకోవాలన్నారు. వన మహోత్సవంలో భాగంగా జిల్లాకు కేటాయించిన లక్ష్యం ప్రకారం మొక్కలు నాటేందుకు స్థలాలు గుర్తింపు, గుంతల త్రవ్వకం చేపట్టాలన్నారు. మొక్కలు నాటడం తో పాటు మొక్కల సంరక్షణకు చర్యలు తీసుకోవాలని, నాటిన ప్రతి మొక్కకు జియో ట్యాగింగ్ చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి, జిల్లా వైద్య శాఖ అధికారి భాస్కర్ నాయక్, జిల్లా ఉద్యాన శాఖ అధికారి కిషోర్, ఇరిగేషన్ ఈఈ అర్జునరావు, పంచాయతీరాజ్ ఈఈ శ్రీనివాసరావు, బీసీ సంక్షేమ అధికారి ఇందిరా,జిల్లా పరిశ్రమల శాఖ అధికారి తిరుపతయ్య,లీడ్ బ్యాంకు మేనేజర్ రామిరెడ్డి, జిల్లా మార్కెటింగ్ అధికారి, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఈ బురద నీరుకు దారేది?

### వర్షం వస్తే అంతే సంగతులు



**చర్ల మే 2 నవభూమి ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలంలో గత రెండు రోజులుగా సాయంకాలం వేల కురుస్తున్న వర్షాలకు చర్ల రహదారులపై నిలిచిన బురద నీరు చర్ల ఎంపీడీవో ఆఫీస్ నుండి గురుదేవ్ స్కూల్ కి వెళ్లే రహదారిపై బురద నీరు ఎక్కువగా చేరడంతో వాహనదారులు చుట్టుపక్కల నివసిస్తున్న ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది. దీనిపై తక్షణమే ఉన్నత అధికారులు స్పందించి ఈ బురద నీరుకి దారి చూపించాలని ప్రజలు కోరుతున్నారు. ఎన్నిసార్లు గ్రామస్తులు అధికారులకు తెలియపరిచిన ఫలితం లేకుండా ఉంది. వచ్చేది వర్షాకాలం, వర్ష తీవ్రత ఎక్కువగా ఉంది, ఈ నీరు వెళ్ళుటకు సైడ్ డ్రైనేజీ లేక రోడ్లపైకి ఇళ్లల్లోకి వరద నీరు చేరి అనేక రోగాలు, విష జ్వరాలు, దోమలు, పాములు, కీటకాలు చేరే ప్రమాదం ఉందని, తక్షణమే ఈ బురద నీరుని అధికారులు తొలగించాలని, మళ్లీ వర్షం వస్తే నీరు నిలవకుండా ఈ బురద నీటికి మార్గం చూపించాలని వాహనదారులు ప్రజల కోరుతున్నారు.

## ముస్లిం ఐక్య సంఘం ఆధ్వర్యంలో ఎస్సైకి సన్మానం



**ఎర్రుపాలెం,నవభూమి,మే 2:** మండల కేంద్రం ఎర్రుపాలెం పోలీస్ స్టేషన్ కి నూతనంగా నియమితులైన సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎమ్ రమేష్ కుమార్ ని మండల ముస్లిం ఐక్య సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎర్రుపాలెం మండల ముస్లిం సంఘం తరపునుండి శాంతి భద్రతల పరిరక్షణలో తమవంతు బాధ్యతగా పోలీస్ శాఖకు పూర్తి మద్దతు పలుకుతామని అన్నారు.నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్సై రమేష్ కుమార్ ఉద్యోగ బాధ్యతలలో భాగంగా మండల ప్రజలందరికీ సమన్యాయం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఐక్య సంఘం అధ్యక్షులు షేక్ బాసిద్ అలీ,సెక్రటరీ మహమ్మద్ రఫీ,కోశాధికారి షేక్ నాగుల్ మీరా,ఎర్రుపాలెం మండల ముస్లిం మైనారిటీ అధ్యక్షులు షేక్ జానీ భాష,టౌన్ మజీద్ ప్రెసిడెంట్ షేక్ ఇస్మాయి ల్,జిలని, ఫరూక్, ఇస్మాయిల్, కుషీద్, బడే మియా తదితరులు పాల్గొన్నారు.

## డివైఎస్ఓ జ్యోతి ఆధ్వర్యంలో కంబాలపల్లి జెడ్పీహెచ్ఎస్‌లో ఖో ఖో వేసవి శిక్షణ శిబిరం ప్రారంభం

**మహబూబాబాద్ టౌన్ మే 2, నవభూమి ప్రతినిధి:** కంబాలపల్లి జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో వేసవి ఖో ఖో శిక్షణ శిబిరం మే 2న ఘనంగా ప్రారంభమైంది. ఈ శిబిరాన్ని జిల్లా యువజన సేవలు, క్రీడా శాఖ అధికారి (డి.వై.ఎస్.ఓ.) జ్యోతి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామీణ విద్యార్థులు ఈ అవకాశాన్ని పూర్తిగా వినియోగించుకుని రాష్ట్ర, జాతీయ స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. కంబాలపల్లి ఖో ఖో క్రీడకు పుట్టినిల్లు లాంటిదని ఆమె పేర్కొన్నారు. ప్రధానోపాధ్యాయులు జి. ఉప్పలయ్య అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో, సింగపూర్‌లో జరిగిన నలభై రెండు కిలోమీటర్ల మారథాన్ పోటీలో పాల్గొన్న అంతర్జాతీయ క్రీడాకారుడు ఎం. లింగారెడ్డితో పాటు జాతీయ స్థాయి ఖో ఖో క్రీడాకారులు ఎం.డి. ఇస్మాయిల్, ఆర్. శ్రీధర్ రెడ్డి, కె. వెంకన్న, గోరెజాని అంజయ్య, సోమనరసయ్య,

## పథకాలకు పార్టీ పదవులకు అర్హులైన వారి ఎంపిక గ్రామ కమిటీ

- నియోజకవర్గ స్థాయి కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో
- రాష్ట్ర కాంగ్రెస్ నేత డాక్టర్ దయానంద విజయ్ కుమార్

**సత్తుపల్లి, నవభూమి, మే 2 :** గ్రామాల్లో ప్రభుత్వ సంక్షేమ పథకాలకు, పార్టీ పదవుల్లో నాయకుల ఎంపికకు గ్రామ కాంగ్రెస్ కమిటీ నిర్ణయమే అమలు చేస్తామని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద విజయ్ కుమార్ ఉన్నారు. శుక్రవారం పట్టణం లోని ఎమ్మార్ గార్డెన్స్ లో నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు సమావేశం జరిగింది. శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ అన్ని విషయాల్లోనూ గ్రామ పార్టీ నాయకులకు కార్యకర్తలకు ప్రాధాన్యత ఉంటుందన్నారు. గ్రామస్థాయిలో ఎటువంటి అభివృద్ధి పనులు జరగాలన్న మీ నిర్ణయమే తుది నిర్ణయం అన్నారు. పార్టీ అధికారంలో లేని కాలంలో పార్టీకి నాయకత్వం వహించి కార్యకర్తలను సమన్వయ పరిచిన వారందరి పదవులు ఎక్కడికి పోవున్నారు. ఇప్పుడున్న గ్రామ, మండల స్థాయి నాయకులు భవిష్యత్తులను నాయకులుగా ఉంటారన్నారు. ప్రస్తుత పార్టీ పదవులు ఎటువంటి మార్పులు చేర్పులు ఉండమన్నారు. అంకితభావంతో ప్రజలకు పార్టీని మరింత చేరువ చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రేవంత్ రెడ్డి నాయకత్వంలో అమలు చేస్తున్న అన్ని పథకాలు వివరాలను ప్రజలకు కులం కుషాంగా వివరించాలన్నారు. ముఖ్య అతిధులుగా ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి , ఖమ్మం జిల్లా డీసీసీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్,సంస్థగత స్థానిక ఎన్నికల ఖమ్మం జిల్లా పార్లమెంట్ స్థాయి ఇంచార్జ్ పశ్చిమ వరంగల్ ఎమ్మెల్యే నాయిని రాజేంద్ర రెడ్డిలు మాట్లాడుతూ పార్టీ అధికారంలోకి వచ్చి 16 నెలలు అయింది అన్నారు. ఈ స్వల్ప కాలంలోనే ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తూ వస్తున్నామన్నారు. గత ప్రభుత్వ పథకాలను అమలు చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలను అమలుకు ప్రయత్నిస్తున్నామన్నారు. ఎమ్మెల్యే డాక్టర్ రాగమయి దయానంద్ మాట్లాడుతూ ప్రజా క్షేత్రంలో పనిచేస్తూ పదవులు ఆశించకుండా పార్టీని బలోపేతం చేస్తున్న వారిని గుర్తిస్తామన్నారు. పాత కాంగ్రెస్ కొత్త కాంగ్రెస్ అంటూ విభేదాలు ఏమి ఉండమన్నారు. అందరికీ సమాన స్థాయి ప్రాధాన్యత ఉంటుందన్నారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులో పార్టీ వారికే ప్రాధాన్యత లభించేలా చూస్తున్నామన్నారు. నియోజకవర్గం ఇంచార్జ్ బత్తిని శ్రీనివాస్, కో ఆర్డినేటర్ ఎల్ డి ఎం ఆర్ సి అనిల్, ఎస్సీ సెల్ అధ్యక్షులు బొడ్డు బొందయ్యా, బీసీ సెల్ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం, కిసాన్ కాంగ్రెస్ శేఖర్ గౌడ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు చల్లగుళ్ళ నరసింహారావు గాదే చెన్నకేశవరావు, సత్తుపల్లి, కల్లూరు మర్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, భాగం నీరజ ప్రభాకర్ చౌదరి, సత్తుపల్లి, కల్లూరు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్లు, డైరెక్టర్ లు, మాజీ సత్తుపల్లి మున్సిపల్ వైస్ చైర్మన్ తోట సుజాల రాణి, సత్తుపల్లి మాజీ కౌన్సిలర్స్, సత్తుపల్లి నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు విశ్వనాథ్, ఎన్ ఎస్ యు ఐ సత్తుపల్లి నియోజకవర్గం అధ్యక్షులు సందీప్ గౌడ్, సత్తుపల్లి నియోజకవర్గం 5 మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు , సత్తుపల్లి నియోజకవర్గం 5 మండలాల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా, యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు...అనంతరం జాతీయ కాంగ్రెస్ పార్టీ నాయకురాలు సోనియా గాంధీ, జాతీయ నాయకులు రాహుల్ గాంధీ, ముఖ్య మంత్రి శ్రీ రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రివర్యులు బట్టి,తుమ్మల, పొంగులేటి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. సభ ప్రారంభం ముందు పహాల్గామ్ తీవ్ర వాదుల దాడిలో మృతి చెందిన వారికీ మౌనం పాటించారు.









## ముగిసిన శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర





**ఎర్రుపాలెం, నవభూమి,మే 2 :** మండల పరిధిలోని అయ్యావారిగూడెం గ్రామంలో ఏం చేసియున్న శ్రీ సమ్మక్క సారల అమ్మవార్ల మహాజాతర ఉత్సవములు శుక్రవారం జరిగిన బోనాలు, అమ్మవార్ల వనప్రవేశంతో తో ముగిసినట్లు ఆలయ పూజారి ఎదురు నాగిరెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా నాగిరెడ్డి మాట్లాడుతూ మార్చి నెల 29 మంగళవారం ప్రారంభమైన శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర మహెూత్సవములు శుక్రవారంతో ముగిశాయని తెలిపారు.ఈ నాలుగు రోజులు రోజొక్క రీతిలో ప్రత్యేక పూజలు,ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు.అమ్మవార్ల గ్రామ ఊరేగింపు,అమ్మవార్లకు పుట్టింటి,అత్తింటివార్ల నుండి పసుపు కుంకుమలు తీసుకొని రావడం,సారలమ్మ గోవింద రాజులను గ్రామస్తుల, భక్తుల ఆధ్వర్యంలో గద్దె పైకి తీసుకురావడం, శ్రీ సమ్మక్క సారలమ్మలకు బోనాలు,వనప్రవేశం కార్యక్రమాలు ఎంతో ఘనంగా నిర్వహించినట్లు ఆలయ కమిటీ సభ్యులు, పూజారి నాగిరెడ్డి తెలిపారు.ఈ మహాజాతర ఉత్సవములకు మండల పరిధిలోని అన్ని గ్రామాల నుండి భక్తులు వేలాదిగా వచ్చి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారని గ్రామస్తులు, భక్తులు ఎంతగానో సహకరించారని తెలిపారు.శుక్రవారం జరిగిన పూజా కార్యక్రమాల్లో ఎర్రుపాలెం నూతన ఎస్సై ఎం రమేష్ కుమార్ పాల్గొన్నారు

# కొత్తపల్లి గ్రామపంచాయితీ భవన నిర్మాణానికి స్థలం కేటాయించాలి

## పంచాయతీలోని సమస్యలు పరిష్కరించడంలో విఫలమైన కాంగ్రెస్ పార్టీ

## బీఎస్పీ పార్టీ చర్ల మండల అధ్యక్షుడు కొండా కౌశిక్



**చర్ల మే 2 నవభూమి ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం కొత్తపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయ నిర్మాణానికి ప్రభుత్వ స్థలం కేటాయించాలని, ప్రభుత్వాన్ని రెవిన్యూ అధికారులను బీఎస్పీ పార్టీ చర్ల మండల అధ్యక్షుడు కొండా కౌశిక్ డిమాండ్ చేశారు. ఆ పంచాయతీలో కాంగ్రెస్ పార్టీ సర్పంచులుగా పరిపాలన వెలగబెట్టినప్పటికీ పంచాయతీలోని సమస్యలు పరిష్కరించడంలో గెలిచిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పూర్తిగా విఫలమైందని విమర్శించారు. కనీసం పంచాయతీ కార్యాలయానికి ప్రభుత్వ భూమిని కాటాయించలేని అసమర్థులుగా ప్రజల ముందు కాంగ్రెస్ పార్టీ నుండి గెలిచిన సర్పంచ్ అభ్యర్థులు ఉన్నారని తెలిపారు. కొత్తపల్లి పంచాయతీ పరిధిలో ప్రభుత్వ భూమి ఉన్నదని తక్షణమే ప్రజల అవసరాల రిత్యా పరిపాలన అవసరాల రిత్యా ఆ ప్రభుత్వ భూమిని గుర్తించి పంచాయతీ కార్యాలయానికి కేటాయించాలని డిమాండ్ చేశారు.లేనియెడల బహుజన్ సమాజ్ పార్టీ నుండి ఉద్యమిస్తామని హెచ్చరించారు. కొత్తపల్లి పంచాయతీ ప్రజలు ఆలోచన చేయాల్సిన అవసరం ఉందని బహుజన సమాజ్ పార్టీకి ఆ పంచాయతీలో అధికారం ఇస్తే ఖచ్చితంగా ప్రజా సమస్యల పరిష్కారం కోసం బీఎస్పీ పని చేస్తుందని, పంచాయతీ కార్యాలయ నిర్మాణానికి బిఎస్పి కృషి చేస్తుందని అన్నారు. బహుజన జాతులైన ఎస్సీ, ఎస్టీ, బీసీలు ఐక్యం కావాలని, తద్వారా బహుజన రాజ్యాధికారం తెలుసుకోవాలని, అందుకోసమని బీఎస్పీని ప్రజలు ఆదరించాలని పత్రికా ప్రకటన ద్వారా పిలుపునిచ్చారు.

# హాస్పటల్ శంకుస్థాపన స్థలాన్ని పరిశీలించిన మండల కాంగ్రెస్ కమిటీ



**ఎర్రుపాలెం, నవభూమి,మే 2:** తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కృషితో మంజూరై త్వరలో శంకుస్థాపనకు సిద్ధమవుతున్న స్థలమును మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో మండల కాంగ్రెస్ కమిటీ శుక్రవారం పరిశీలించారు. సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ మండల కేంద్రంలో 50 పడకల హాస్పటల్ నిర్మాణానికి 22 కోట్ల రూపాయలు మంజూరయ్యాయని తెలిపారు.త్వరలో ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క చేతుల మీదుగా శంకుస్థాపన కార్యక్రమం జరగ నున్నదని అన్నారు.ఈ కార్యక్రమంలో మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు, శీలం శ్రీనివాసరెడ్డి, మల్లెల లక్ష్మణరావు, యన్నం పిచ్చిరెడ్డి,గుడేటి బాబురావు,షేక్ ఇస్మాయిల్, కంచర్ల వెంకట నరసయ్య, కడియం శ్రీనివాసరావు,అను మోలు వెంకటకృష్ణారావు, దేవరకొండ శ్రీను,బుర్ర నారాయణ, సంబంధిత అధికారులు, కాంట్రాక్టర్ పాల్గొన్నారు

# ప్రధాని మోడి చిత్రం పటానికి పాలాభిషేకం

**కుత్బుల్లాపూర్ - మే 2:(నవభూమి ప్రతినిధి)** కుత్బుల్లాపూర్ డివిజన్ లో జనఘణన తో పాటు కుల ఘణన చేయాలనీ కేంద్ర మంత్రి వర్గం నిర్ణయించటం పట్ల హార్షం వ్యక్తం చేస్తూ ఓబిసి మోర్చా 131 డివిజన్ అధ్యక్షులు ప్రవీణ్ చారి ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా..

# ఇందిరమ్మ ఇళ్లపై విమర్శించే అర్హత బిఆర్ఎస్ నాయకులకు లేదు

- గత ప్రభుత్వ హయాంలో దళితబంధు, కార్పొరేషన్ లోన్స్ ఎవరికిచ్చారో చెప్పాలి
- కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకుడు ఓరుగంటి రమేష్ బాబు



**అశ్వాపురం మే 2 నవభూమి:** అశ్వాపురం మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఓరుగంటి వీరయ్య భవన్ లో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక లో అవకతవకలు జరుగుతున్నాయని కావాలని బిఆర్ఎస్ పార్టీ షోషల్ మీడియాలో అవాకులు చవాకులు రాస్తూ ప్రజలను గందరగోళానికి గురిచేస్తున్న బిఆర్ఎస్ నాయకుల పట్ల తీవ్రంగా స్పందించారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా జరుగుతుందని, అర్హుడైన బిఆర్ఎస్ కార్యకర్తలు కూడా జాబితాలో ఉన్నారన్న సంగతి గుర్తించాలన్నారు. ఇళ్లు లేని అర్హత గల నిరుపేదలందరికీ ఇళ్లు ఇచ్చే సంకల్పంతో కాంగ్రెస్ పార్టీ, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పనిచేస్తున్నారన్నారు. ఇదే ఎంపిక బిఆర్ఎస్ నాయకుల హయాంలో జరిగితే పైసలిస్తేనే ఇళ్లు అనే నినాదంతో పనిచేసే వాళ్ళని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ హయాంలోనే ఇళ్లు వస్తాయని ప్రజలు నమ్మకంతో ఉన్నారని, అర్హులైన ప్రతి కుటుంబానికి ఇల్లు వస్తుందని అన్నారు. విడతల వారీగా ఇల్లు ఇస్తామని ప్రభుత్వం చెపుతున్నప్పటికీ, బిఆర్ఎస్ నాయకులు ప్రజలలో గందరగోళం సృష్టించే ప్రయత్నం సిగ్గుమాలిన చర్య అని గత ప్రభుత్వ హయాంలో ఒక్క ఇల్లు ఇయ్యలేని వాళ్లు నియోజకవర్గానికి సుమారు నాలుగువేల ఇళ్లు ఇస్తుంటే ఓర్చుకోలేక ప్రజలలో అలజడి సృష్టించి లబ్ది పొందాలని చూడటం సిగ్గుమాలిన చర్య అని దుయ్యబట్టారు. ప్రజలు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. రాబోయే రోజుల్లో నాలుగు విడతల్లో నియోజకవర్గానికి సుమారు ఇంకా 12 వేల ఇళ్లు వస్తాయంటూ అందరికీ ఒకేసారి కేటాయించడం సాధ్యంకాదు కాబట్టి వేచివుండాలన్నారు. గత 10 సంవత్సరాలలో అన్యాయానికి గురైన ప్రతి ఒక్కరూ కారు పార్టీ కారుకూతలని తిప్పికొట్టాలంటూ పిలుపునిచ్చారు

# నీట్ పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు

- ఎస్పీ రోహిత్ రాజు



**కొత్తగూడెం మే 2 నవభూమి ప్రతినిధి:** ఈ నెల 4వ తేదీన మధ్యాహ్నం రెండు గంటల నుండి 5 గంటల వరకు జరగనున్న నీట్ ప్రవేశ పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు ఎస్పీ రోహిత్ రాజు శుక్రవారం తెలిపారు. జిల్లాలో మూడు పరీక్షా కేంద్రాలు కొత్తగూడెం సింగరేణి ఉమేన్స్ కళాశాల, పాల్వంచ టీజీఎస్ డబ్ల్యూ ఆర్ స్కూల్ అండ్ జూనియర్ కాలేజ్ గర్ల్స్,యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కే ఎస్ ఎం వద్ద పటిష్టమైన భద్రత ఏర్పాట్లు చేస్తామని ఈ సందర్భంగా పరీక్షా కేంద్రాల వద్ద విధులు నిర్వర్తించబోయే అధికారులతో ఎస్పీ కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ రోహిత్ రాజు పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులకు పలు సూచనలు చేశారు. అభ్యర్థులంతా అడ్మిట్ కార్డులో సూచించిన నియమ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలన్నారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులను ఉదయం 11:00 నుండి మధ్యాహ్నం 1.30 వరకు మాత్రమే పరీక్షా కేంద్రంలోకి అనుమతిస్తారు. పరీక్ష సమయం మధ్యాహ్నం 2 నుండి సాయంత్రం 5 వరకు పరీక్షా కేంద్రానికి హాజరయ్యే అభ్యర్థులు ఎలాంటి ఎలక్ట్రానిక్ వస్తువులను గానీ,ఆభరణాలను గానీ, షూస్, సాక్స్, బెల్ట్ లు (ఉదా :చెవి దిద్దులు, క్లిప్పులు, రింగులు, మెట్టెలు, చైన్లు, ఇతర ఆభరణాలు తాళ్ళు, తాయేత్తులు) బ్యాగులు లాంటివి తీసుకు రాకూడదు. పరీక్ష కేంద్రం ప్రవేశద్వారం వద్ద పురుషులను, స్త్రీలను వేరు వేరుగా క్షుణ్ణంగా తనిఖీ చేస్తారని, అభ్యర్థులు అడ్మిట్ కార్డుతో పాటు,గుర్తింపు కార్డు,రెండు పాస్పోర్ట్ ఫోటోలు, ఒక పోస్ట్ కార్డు సైజు ఫోటోను తమ వెంట తప్పనిసరిగా తీసుకొని రావన్నారు. పరీక్షా కేంద్రాలు పూర్తిగా సీసీ కెమెరాల నిఘాలో ఉంటాయని,పరీక్షా కేంద్రాల నుండి 200 మీటర్ల దూరంలో ఎవరూ ఉండరాదన్నారు. పరీక్ష రోజున పరీక్షా కేంద్రాలకి దగ్గరలో ఉన్న జిరాక్స్ సెంటర్లు,కంప్యూటర్ సెంటర్లు మూసివేయాలని ఆదేశించారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు ప్రతి ఒక్కరిని ముందుగానే బయోమెట్రిక్ ద్వారా చెక్ చేసి,పరీక్ష రాసే సమయంలో వీడియోగ్రఫీ చేస్తారు.జిల్లాలోని మూడు పరీక్షా కేంద్రాలలో హాజరు కానున్న అభ్యర్థుల కొరకు కొత్తగూడెం బస్టాండు,రైల్వే స్టేషన్,ప్రధాన కూడళ్లలో,బస్సులు ఆగు స్థలాలలో పరీక్షా కేంద్రాలకు చేరుకొనుటకై క్యూ ఆర్ కోడ్ ను అంటిస్తారు. అభ్యర్థులు పరీక్ష రాయడానికి ఎలాంటి పెన్నులు,పెన్సిల్స్ తీసుకురావద్దు.పరీక్షా కేంద్రంలో అభ్యర్థులు ప్రతి ఒక్కరికి బ్లాక్ బాల్ పెన్ ఇస్తారు. పరీక్షకు హాజరయ్య అభ్యర్థులతో పాటు ఇన్విజిలేటర్లకు సంబంధించిన ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులను కూడా పరీక్షా కేంద్రంలోకి అనుమతించరు.

# సోనియా గాంధీ తెలంగాణ ఇవ్వటం వల్లే కేసీఆర్ సీఎం

- కాంగ్రెస్‌కు జీవితకాలం రుణపడి ఉండాలి
- చీళ్ళ నాగేశ్వరరావు



**సత్తుపల్లి, నవభూమి, మే 2 :** కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు చేయకపోతే ముఖ్యమంత్రిగా కేసీఆర్ ఎలా అయ్యే వారిని సౌత్ ఇండియా రాహుల్ యూత్ ఫోర్స్ నాయకుడు చీళ్ళ నాగేశ్వరరావు ప్రశ్నించారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కల్వకుంట్ల చంద్రశేఖర రావుకు రాజకీయ బిక్ష పెట్టిందే కాంగ్రెస్ పార్టీ అన్నారు. కాంగ్రెస్ తో పోత్తు పెట్టుకొని, నాడు, రాష్ట్రంలో, కేంద్రంలో అధికారం పంచుకోలేదా అన్నారు. తెలంగాణ ఇస్తే టిఆర్ఎస్ పార్టీని కాంగ్రెస్ లో విలీనం చేస్తానని, సోనియాగాంధీకి మాట ఇచ్చి తప్పారన్నారు. పార్లమెంటులో తెలంగాణ బిల్లు పాసయ్యాక, సోనియా ఇంటికి కుటుంబం మొత్తం కృతజ్ఞతలు చెప్పారన్నారు. అసెంబ్లీ ఎన్నికలయ్యాక కృతఘ్నుడుగా మారారన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రాజభోగాలు, భోగభాగ్యాలు కెసిఆర్ కుటుంబ సభ్యుల అనుభవిస్తున్నారు. తెలంగాణకు అసలైన నియంతలు వారేనన్నారు. కెసిఆర్ అహంకార పాలనకు విసుగు చెందిన తెలంగాణ ప్రజలు ప్రతిపక్షంలో కుర్చొబెట్టారన్నారు. ప్రతిపక్షంలో వున్నప్పుడే నాయకుని సత్తా ఏమిటో భయటపడుతుందన్నారు. సత్తా లేకనే కేసీఆర్ ఫామ్ హౌస్ కు పరిమితమైయ్యారన్నారు. అసెంబ్లీ గురించి అవహేళనగా మాట్లడడం ఆయనకే అవమానకరంగా ఉంటుందన్నారు. పదేండ్లు పరిపాలనను గాలి కొదిలేసి సెక్రటేరియట్ కు రాకుండా, ఫామ్ హౌస్, ప్రగతి భవన్ లలో సేదదీరి అప్పులు చేసి, రాష్ట్రాన్ని విధ్వంసం గావించారన్నారు. ఆర్థిక ఇబ్బందులున్నప్పటికీ, సి.ఎం. రేవంత్ రెడ్డి తన పాలనాచాతుర్యంతో రాష్ట్రాన్ని గాడిలో పెడుతూ , పునర్నిర్మాణం గావిస్తున్నారన్నారు. గత ప్రభుత్వ పధకాలతో పాటు, కాంగ్రెస్ గ్యారెంటీలను వరుస క్రమంలో అమలు చేస్తున్నారన్నారు. ముఖ్యంగా ఉచిత బస్సు పథకం తో ప్రభుత్వానిక పేరు రావటంతో కెసిఆర్ విషం కక్కుతున్నారని విమర్శించారు. పార్టీ రజతోత్సవం పేరుతో వందలకొట్లు విరజిమ్మి పచ్చి అబద్ధాలు పిచ్చి పిచ్చిగా మాత్లాడడం ఆయనకే తగుతుందన్నారు. ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక మంత్రిగా మల్లు భట్టి విక్రమార్క పాలన దక్షతా పేరుప్రఖ్యాతలకు బెంబెలెత్తి భవిష్యత్ లో భట్టి తొ పోటీపడాల్సి వస్తుందనే అక్కసుతోనే కమిషన్ల ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. కెసిఆర్ చేసిన అరోపణలు , అయన కే వర్తిస్తాయన్నారు. వీటిని ఎవరు నమ్మరన్నారు.అయినవారికి ప్రభుత్వ భుములను కారు చౌకగా కట్టబెట్టి, ఓ ఆర్ ఆర్ ను సైతం అమ్ముకున్నారన్నారు.అధికారంలో వుండగా నక్సలైట్ల ను టార్గెట్ చేసిన కేసీఆర్ ఇప్పుడు ప్రజాస్వామ్యం గురించి మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందన్నారు.నాడు పోలీస్ వ్యవస్థ ను స్వప్రయోజనాలకు వాడుకొని వదిలేసి ఇప్పుడు బెదిరింపులకు పాల్పడడం బిఆర్ఎస్ నైజానికి నిదర్శనం అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో వచ్చిన ఫలితాలే అసెంబ్లీ ఎన్నికల్లోను పునరావృతం అవుతాయని కెసిఆర్ గుర్తుంచుకోవాలన్నారు.

# రాహుల్ గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం



**గార్ల, నవభూమి,మే 2:** తెలంగాణ రాష్ట్రంలో కులగణనకు శ్రీ కారం చుట్టి పూర్తి స్థాయిలో అమలు చేయడాన్ని హర్షిస్తూ అందుకు ప్రోత్సాహం అందించిన కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకుడు రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యుడు కోరం కనకయ్య చిత్రపటానికి శుక్రవారం గార్లలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాలాభిషేకం చేశారు. స్థానిక నెహ్రూ సెంటర్ లో వీరి చిత్రపటాన్ని ఏర్పాటు చేసి పాలాభిషేకం చేసి భవిష్యత్తులో రాహుల్ గాంధీ దేశ ప్రధాని కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ అధ్యక్షుడు దనియాకుల రామారావు, గార్ల పట్టణ అధ్యక్షుడు పల్ల నర్సయ్య, మండల మహిళా కమిటీ అధ్యక్షురాలు గంగా, ఎస్సీ సెల్ జిల్లా కన్వీనర్ సుందర్, నాయకులు గుగులోతు శ్రీను, మోహన్, భద్రాజి, నరసింహారావు, దుర్గా ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు

# ఆకాల వర్షంతో నష్ట పోయిన వారిని ఆదుకోవాలి



**గార్ల, నవభూమి,మే 2:** గార్ల మండలంలో గురువారం రాత్రి భారీగా వచ్చిన ఈదురు గాలులు, వడగండ్ల వర్షంతో ఇళ్లు కూలీ సర్వస్వం కోల్పోయిన నిరుపేదలు, కాయలు రాలీ పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందించాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యుడు కట్టె బోయిన శ్రీనివాస్ డిమాండ్ చేశారు. మండలం పరిధిలోని రాం పురం, మద్ది వంచ గ్రామపంచాయతీ ల్లో ఆకాల వర్షం వల్ల కూలీన ఇళ్లను,మామిడి తోటలను శుక్రవారం సిపిఐ బృందం పరిశీలించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నష్టపోయిన రైతులు,నిరుపేదలకు ప్రభుత్వం నష్టపరిహారం అందించడం పాటు గృహాలు కోల్పోయిన పేదలకు ఇందిరమ్మ గృహ పథకం కింద ఇళ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి జంపాల వెంకన్న, లావుడా భీముడు, ధారావత్ వీరన్న, బి ఆర్ ఎస్ నాయకుడు గుగులోతు వెంకటేష్, ధూపాటి జనార్ధన్, రమేష్ కృష్ణమూర్తి, శివ, తదితరులు పాల్గొన్నారు.

# ఎర్రగుంట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో వేసవి శిబిరం

## మండల విద్యాశాఖ అధికారి ఆనంద్ కుమార్

**అన్నపురెడ్డిపల్లి మే 2 నవభూమి:** ఎర్రగుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మే 3వ తేదీ నుంచి మే 17 తారీఖు వరకు వేసవి కాల శిబిరం ఏర్పాటు చేసి 6వ తరగతి నుండి 9వ తరగతి వరకు ఉదయం 8 గంటల నుండి 11గంటల వరకు విద్యార్థులకు ఆటలు, యోగ, డ్రాయింగ్, గైడ్స్ వంటి శిక్షణ తరగతలు జరుగుతుందని, మండలంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు, సద్వినియోగం చేసుకోవాలని మండల విద్య శాఖ అధికారి ఆనంద్ కుమార్ తెలిపారు



# అనర్హులను ఎంపిక చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల కమిటీలు

■ ఆగ్రహావేశాలు వ్యక్తం చేస్తున్న రాజకీయ పార్టీలు

**జూలూరుపాడు, మే 02 (నవభూమి ప్రతినిధి)-** ఇందిరమ్మ ఇళ్ల లబ్దదారుల ఎంపికలో తీవ్ర అన్యాయం జరిగిందని పలు రాజకీయ పార్టీలు ఆగ్రహావేశాలు వ్యక్తం చేస్తున్నాయి.శుక్రవారం మండల పరిధిలోని గుండెపూడి గ్రామంలో సగానికి సగం మంది అనర్హులను ఇందిరమ్మ కమిటీ ఎంపిక చేసింది.మండల వ్యాప్తంగా ఇదే పరిస్థితి నెలకొందని అధికారులు న్యాయ బద్ధంగా విచారణ చేసి అనర్హులను తొలిగించి రాజకీయ పార్టీలకు అతీతంగా నిజమైన లబ్ధిదారులను ఎంపిక చేయాలని డిమాండ్ చేస్తూ సి పి ఎం పార్టీ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని ముట్టడించి ధర్నా నిర్వహించారు.

ఇందిరమ్మ గృహాల కోసం ప్రజా పాలన లో దరఖాస్తు చేసుకున్న ప్రజలు భారీ సంఖ్యలో హాజరై ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

ఈ ముట్టడి కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు కొండపల్లి శ్రీధర్ మాట్లాడుతూ లబ్ధిదారుల ఎంపికలో అర్హులను కాదని అనర్హలకు కట్టబెట్టడాన్ని ఆయన తీవ్రంగా వ్యతిరేకించారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులను గ్రామ సభల ద్వారా ఎంపిక చేయకుండా కాంగ్రెస్ పార్టీ నాయకులతో ఇందిరమ్మ కమిటీని




ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.నిజమైన పేదలను విస్మరిస్తే పోరాటం తప్పదని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి యాస నరేష్,సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ మండల కార్యదర్శి బానోతు ధర్మ,

బిఆర్ఎస్ మండల నాయకురాలు సీతాకుమారి సిపిఎం నాయకులు వి చందర్ రావు,బానోత్ మధు, గార్లపాటి వెంకటి,పద్దంసుగుణ,కనకరత్నం,ఇల్లంగీ సీతారాములు,నరసింహ రావు,భూక్యా సురేష్ తది తరులు పాల్గొన్నారు.

# భూగర్భ డ్రైనేజీ నిర్మాణ పనులను వేగవంతం చేయాలి

■ జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

■ ఖమ్మం భూగర్భ డ్రైనేజ్ నిర్మాణ పనులపై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్





**ఖమ్మం నవభూమి బ్యూరో, మే 2:** భూగర్భ డ్రైనేజీ నిర్మాణ పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో ఖమ్మం మురుగు నీటి పైప్ లైన్ భూగర్భ డ్రైనేజ్ నిర్మాణ పనులపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ ఖమ్మం నగరంలో 249.5 కోట్లతో భూగర్భ డ్రైనేజ్ పనులను అమృత్ 2 పథకం క్రింద మంజూరు చేసుకోవడం జరిగిందని, వీటిలో 189 కోట్ల 50 లక్షల రూపాయలు భూగర్భ డ్రైనేజ్ వ్యవస్థ నిర్మాణం, 60 కోట్ల రూపాయలు రాబోయే 10 సంవత్సరాలకు వాటి నిర్వహణకు కేటాయించడం జరిగిందని అన్నారు. భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ నిర్మాణంలో డ్రైనేజ్ లైన్ 8.5 కిలోమీటర్లకు గాను 1.54 కిలోమీటర్లు, 432 మ్యాన్ హెూల్స్ నిర్మాణానికి గాను 73 మ్యాన్ హెూల్స్ నిర్మాణం పూర్తి చేశారని అన్నారు. ధంసలాపురం చెరువు వద్ద 44 ఎం.ఎల్.డి సామర్థ్యంతో, పుట్టకోట చెరువు వద్ద 9.5



ఎం.ఎల్.డి సామర్థ్యంతో మురుగునీటి శుద్ధి కేంద్రాల నిర్మాణానికి అవసరమైన భూసేకరణ ప్రక్రియ జరుగుతుందని అన్నారు. మురుగు నీటి కాల్వల 2.5 కిలో మీటర్ల వరకు ఎటువంటి నిర్మాణాల తొలగింపు లేకుండా పూర్తి చేయవచ్చని, 1.5 కిలో మీటర్ వరకు ప్రస్తుతం పూర్తయిందని, పెండింగ్ కిలో మీటర్ నిర్మాణం అదనపు బృందాలు ఏర్పాటు చేసి పూర్తి చేయాలని అన్నారు. టౌన్ ప్లానింగ్, నీటి పారుదల శాఖ అధికారులు సంయుక్తంగా క్షేత్ర స్థాయి పర్యటించి అవసరమైన పరీక్షలు పూర్తి చేసి, మురుగు నీటి కాల్వల నిర్మాణం అడ్డుగా ఉన్న అక్రమ నిర్మాణాల తొలగింపు కార్యాచరణ చేపట్టాలని కలెక్టర్ సూచించారు. పనులలో ఆశించిన స్థాయిలో పురోగతి రాకపోవడం పట్ల కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. మురుగు నీటి శుద్ధి కేంద్రాల నిర్మాణానికి అవసరమైన భూ సేకరణ కోసం సమగ్ర ప్రణాళిక తయారు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. పనులు వేగవంతం కాకపోతే చర్యలు తప్పవని అన్నారు. ఈ సమావేశంలో పబ్లిక్ హెల్త్ ఇఇ రంజిత్, డిఇ, ఏఇ లు తదితరులు పాల్గొన్నారు.

# భద్రాచలం కేంద్రంగా న్యాయ కళాశాల ఏర్పాటు చేయాలి

■ మంత్రి సీతక్కకు వినతిపత్రం ఇచ్చిన ఆదివాసి జేఏసీ బృందం

**చర్ల మే 2 నవభూమి ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం చర్ల మండల కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ ఏర్పాటు చేయాలని, తక్షణమే ఫైర్ స్టేషన్ ఏర్పాటు చేయాలని ములుగు జిల్లా కేంద్రంలో పంచాయతి రాజ్ మరియు శిశు సంక్షేమ శాఖ మంత్రివర్యులు దనసరి సీతక్క కి క్యాంప్ ఆఫీసులో శుక్రవారం సాయంత్రం ఆదివాసి జెఏసి బృందం కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం ఆదివాసి సంఘాల సమన్వయ కమిటీ జేఏసీ చైర్మన్ పాయం సత్యనారాయణ మీడియాకు విడుదల చేస్తూ ఈ సందర్భంగా మాట్లాడుతూ భద్రాచలం కేంద్రంగా ఒక న్యాయ కళాశాల మంజూరు చేయాలనే డిమాండ్తో గత కొంత కాలం నుండి భద్రాచలం కేంద్రంగా ఉద్యమాలు కొనసాగిస్తున్నామని, తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాలలో ఇంజనీరింగ్ మెడికల్ డిగ్రీ కళాశాలలు ఉన్నప్పటికీ ఏజెన్సీ ప్రాంతంలో న్యాయవిద్య వైపు ముందుకు సాగాలంటే ఏజెన్సీకి కేంద్ర బిందువైన భద్రాచలం కేంద్రంగా ఒక న్యాయ కళాశాల ఏర్పాటుకు ప్రభుత్వం కృషిచేసి పేద విద్యార్థులైన ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వాళ్లకు ఎంతో ఉపయోగపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.



మంత్రివర్యులు సీతక్క ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. కలిసిన వారిలో ఆదివాసి ప్రజా సంఘాల జాతీయ సమన్వయ కమిటీ జేఏసీ కన్వీనర్ చందా లింగయ్య దొర, వట్టం ఉపేందర్, రమణాల లక్ష్మయ్య, వజ్జ నరసరావు తదితరులు పాల్గొన్నారు

## విపత్తు నష్ట నివారణకు ముందస్తు కార్యాచరణ ప్రణాళిక చేయాలి








**(1 వ పేజీ తరువాయి)** సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ మాట్లాడుతూ, శిథిలావస్థలో ఉన్న అంగన్వాడీ, ప్రభుత్వ భవనాలను గుర్తించి, ప్రత్యామ్నాయ భవనాల్లోకి ముందస్తుగా మార్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. సంక్షేమ వసతి గృహాలు, ప్రభుత్వ కార్యాలయాల్లో కంప్యూటర్లు, విలువైన సామాగ్రి, రికార్డు పాడవకుండా ముందస్తుగా చర్యలు తీసుకోవాలని అన్నారు. విలువైన అసెట్స్ ను గుర్తించి అవగాహన కల్పించి, వాహనాలకు లాగా భీమా చేయించడానికి చర్యలు చేపట్టాలన్నారు. అవసరమైన చోట ఇన్సూరెన్స్ శిబిరాలు నిర్వహించాలన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ నీటి వనరుల తనిఖీలు చేపట్టి, వాటి కాల్వలు, కట్టల పటిష్టతను చూడాలన్నారు. ఈ సమావేశంలో జెడ్పి సిఇఓ దీక్షా రైనా, డిఆర్డీవో సన్యాసయ్య, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## దాతృత్వం చాటుకున్న కేర్ అస్పత్రి, గుండె శస్త్ర చికిత్స నిపుణులు డాక్టర్ సూర్యప్రకాశరావు





**కొత్తగూడెం మే 2 నవభూమి ప్రతినిధి:** దాతృత్వానికి ఎల్లలు లేవని చాటారు. సేవ ఎక్కడైనా ఒకటే అని ఆయన ఇతర రాష్ట్రాల్లో సైతం తన సేవలు, దాతృత్వం కొనసాగిస్తున్నారు గుండె శస్త్ర చికిత్స నిపుణులు డాక్టర్ సూర్యప్రకాశరావు. ఆయన ఉత్తరప్రదేశ్ లో హైదరాబాద్ కేర్ ఆసుపత్రి గుండె శస్త్ర చికిత్స నిపుణులు డాక్టర్ సూర్యప్రకాశరావు ఆపరేషన్లు చేసి పలువురికి ప్రాణదానం చేశారు. దాతృత్వ కార్యకలాపాల్లో భాగంగా హైదరాబాద్ కేర్ ఆసుపత్రి ప్రముఖ గుండె వైద్య నిపుణులు డాక్టర్ సూర్యప్రకాశరావు. ఈ ఆపరేషన్ లక్నో లోని ఉత్తరప్రదేశ్కేర్ మెడికల్ కాలేజీ, హాస్పిటల్, కార్డిక్ సెంటర్ లోని లక్నో లో పలు గుండె శస్త్ర చికిత్సలు నిర్వహించారు. బాగా పేద వర్గాలకు ఈ వైద్య సాయం ఉచితంగా అందింది. ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వ ఈ ఆసుపత్రి కి ఆర్థిక సహాయం అందిస్తుంది. శస్త్ర చికిత్సలు చేయించుకున్న పలువురు డాక్టర్ సూర్యప్రకాశ రావు సేవలు కొనియాడారు. ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. డాక్టర్ సూర్యప్రకాశరావు గత మూడు దశాబ్దాలుగా కొత్తగూడెం కు సేవ చేస్తున్నారు.

### సభ సక్సెస్ ఎమ్మెల్యే వివేక్‌కు సన్మానం, అభినందనలు

**కుత్బుల్లాపూర్ - మే 2:(నవభూమి ప్రతినిధి)** హ్యాట్రిక్ ఎమ్మెల్యే విప్పు కేపీ వివేకానంద ని 132 డివిజనల్ జీడిమెట్ల ముఖ్య నాయకులు వజ్రోత్సవం సభకి భారీ ఎత్తున తరలి వెళ్లి సక్సెస చేసినందుకు బిఆర్ఎస్ పార్టీ వరంగల్ సభ సక్సెస్ అయినందుకు డివిజనల్ ముఖ్య నాయకులు..

# వృత్తి ఉపాధ్యాయుడు - ప్రవృత్తి సమాజ సేవ

- కిన్నెరసాని ఆంగ్ల ఉపాధ్యాయులు బాలు నాయక్ సేవలకు గుర్తింపు
- జాతీయ యంగ్ ఇండియన్ సేవ పురస్కారం అవార్డు



**పాల్వంచ టౌన్ మే 2 నవభూమి ప్రతినిధి:** జాతీయ స్థాయిలో యంగ్ ఇండియన్ సేవా పురస్కార అవార్డు ప్రధానోత్సవ కార్యక్రమం హైద్రాబాద్ నెహ్రూ ఆడిటోరియం నందు యంగ్ ఇండియన్ బ్లడ్ డోనర్స్ క్లబ్ ఫౌండర్ ప్రెసిడెంట్ జె బి బాలు నాయక్ అధ్యక్షతన ఘనంగా జరిగింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మోడల్ స్పోర్ట్స్ స్కూల్ కిన్నెరసాని నందు ఆంగ్ల ఉపాధ్యాయుడుగా పనిచేస్తున్న ప్రకృతి ప్రేమికుడు పర్యావరణ పరిరక్షకుడు బాలు నాయక్ కు జాతీయ స్థాయిలో యంగ్ ఇండియన్ సేవ




పురస్కారం జలమండలి మేనేజింగ్ డైరెక్టర్ అశోక్ రెడ్డి ఐఎఎస్ చేతుల మీదుగా అందజేసారు. బాలు నాయక్ చేస్తున్నా సామాజిక,పర్యావరణ పరిరక్షణకై చేస్తున్న సేవలను గుర్తించి ఈ పురస్కారం అందజేసారు. ఈ కార్యక్రమంలో ద మిషన్ ఫౌండర్, సిఐ ఏడుకొండలు, టిజిఓ భద్రాద్రి జిల్లా అధ్యక్షులు సంగం వెంకట పుల్లయ్య, కొల్లి పాండేషన్ కల్పన,వెంకట రెడ్డి, ఆదిత్య శ్రీరామ్, కమలాకర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా, స్పెషల్ ఆఫీసర్ టి.మధుకర్, ఏటిడిఓ దమ్మపేట చంద్రమోహన్, పాఠశాల హెచ్ఎం ఎల్.రామారావు, వార్డెన్ స్టాఫ్ సెక్రటరీ, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, భోదేనేతర సిబ్బంది తదితరులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు

# మహోన్నత వ్యక్తి సుందరయ్య

- సీపీఎం సీనియర్ నాయకులు బత్తినేని



**ఖమ్మం రూరల్, నవభూమి, మే 2:** తెలుగు జాతి ఆణిముత్యం, మహోన్నత వ్యక్తి పుచ్చలపల్లి సుందరయ్య అని సీపీఎం సీనియర్ నాయకులు బత్తినేని వెంకటేశ్వరరావు అన్నారు. మండలంలోని తల్లంపాడు గ్రామంలో అమరజీవి సుందరయ్య 106వ జయంతిని సీపీఎం గ్రామ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా సుందరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బత్తినేని మాట్లాడుతూ...నేటి యువత సుందరయ్యను ఆదర్శంగా తీసుకొని రాజకీయాల్లోకి వచ్చి ప్రజలకు నిస్వార్థంగా సేవ చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు పల్లె శ్రీనివాసరావు, నువ్వుల



నాగేశ్వరరావు, మల్లయ్య, వట్టికోట నరేష్, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

**కామంచికల్ లో ఘనంగా మేడే వేడుకలు**

మండలంలోని కామంచికల్ గ్రామంలో మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఎం పాలేరు డివిజన్ నాయకులు ప్రతాపనేని వెంకటేశ్వర్లు అరుణ పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం ప్రతాపనేని మాట్లాడుతూ..మేడే ఆవశ్యకతను ప్రజలకు వివరించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను విమర్శించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు అనంతనేని వీరయ్య, చెరుకూరి వెంకటనరసయ్య,చెరుకూరి రామకృష్ణ, జంగం లక్ష్మి, ఉండేటి చిరంజీవి, నువ్వుల కృష్ణయ్య, రామస్వామి, భద్రయ్య, అంతోటి వెంకటేష్, సీతమ్మ,రాములు తదితరులు పాల్గొన్నారు

# ఉగ్రవాద దాడి హేయమైన చర్య

- జిల్లా జడ్జి వసంత్ పాటిల్
- పహల్గాం ఉగ్రవాద దాడిలో మృతులకు న్యాయమూర్తుల సంతాపం




**కొత్తగూడెం మే 2 నవభూమి ప్రతినిధి:** కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ అధ్యక్షతన బార్ అసోసియేషన్ లైబ్రరీ హాల్ లో ఏర్పాటు చేసిన నూతన న్యాయమూర్తుల పరిచయ కార్యక్రమంలో జిల్లా జడ్జి వసంత్ పాటిల్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగిస్తు పహల్గాం ఉగ్రవాద దాడిలో మృతులకు సంతాపం తెలిపారు. వారి ఆత్మకు శాంతి కలగాలని కోరుతూ రెండు నిమిషాలపాటు న్యాయమూర్తులు, న్యాయవాదులు పాటు మౌనం పాటించి ఉగ్రవాదుల చేతిలో అమరులైన మృతులకు శ్రద్ధాంజలి



ఘటించారు. ఉగ్రవాదుల దాడి హేయమైన చర్య అని ఉగ్రవాదుల చర్యలను తీవ్రంగా ఖండించారు. అనంతరం నూతనంగా భాధ్యతలు స్వీకరించిన న్యాయమూర్తులకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా జడ్జి వసంత్ పాటిల్, మొదటి అదనపు జిల్లా జడ్జి యస్.సరిత, సినియర్ సివిల్ జడ్జి కే.కిరణ్ కుమార్, జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ యం.రాజేందర్, జూనియర్ సివిల్ జడ్జి ఏ.సుచరిత, మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి కే.సాయి శ్రీ, రెండవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి బి.రవి కుమార్, సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ మెండు రాజమల్లు, కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షులు లక్కినేని సత్యనారాయణ, ఉపాధ్యక్షులు జే.గోపి కృష్ణ, బార్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు, సినియర్, జూనియర్, మహిళా న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పాలాభిషేకం



**ఎర్రుపాలెం,నవభూమి,మే 2 :** తెలంగాణ రాష్ట్రప్రభుత్వం బీసీలకు 42% రిజర్వేషన్ కల్పించి నందుకు కాంగ్రెస్ మండల పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్పార్టీ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,భట్టి విక్రమార్క చిత్రపటానికి శుక్రవారం పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీగా ఇచ్చిన బీసీ రిజర్వేషన్లు 42 శాతం అమలు చేసేందుకు నిర్ణయం తీసుకోవడం పట్ల మండల కాంగ్రెస్ పార్టీ తరపున జాతీయ కాంగ్రెస్ నాయకులు రాహుల్ గాంధీకి,రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమం లో మధిరమార్కెట్ కమిటీ చైర్మన్ బండా రు నరసింహారావు,ఐలూరి వెంకటేశ్వర రెడ్డి,కడియం శ్రీనివాసరావు, పసుపులేటి వెంకట నారాయణ,కంచర్ల వెంకటనరస య్య,పంబి సాంబశివరావు, షేక్ ఇస్మాయి ల్,జానీభాష,బాబురావు,దేవరకొండ శ్రీను, కర్నాటి సుధాకర్ రెడ్డి, రవి, రాజేష్,పిచ్చి రెడ్డి,బాలరాజు,సగ్గుర్తి కిషోర్ బాబు,సామి నేనిహనుమంతరావు, రామారావు, బోసు,మేకలరమేష్ తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ముత్యాలమ్మ విగ్రహ ప్రతిష్ఠ





**గుండాల మే 2 నవభూమి:** పడుగొనిగూడెం గ్రామం లో శుక్రవారం ముత్యాలమ్మ తల్లి ప్రతిష్ఠ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. జూలూరుపాడు గ్రామానికి చెందిన దుర్గ దేవుడమ్మ ఆద్వర్యం లో గురువారం ముత్యాలమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠ నిర్వహించగా శుక్రవారం గ్రామంలోని ఆడబిడ్డల సహకారం తో బోనాలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. గ్రామంలోని దొర వూకె బాబురావు, పటేల్ పెండెకట్ల యర్రయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన రెండు రోజుల ఈ కార్యక్రమానికి తోబుట్టువులు, బంధువుల రాకతో పడుగోనిగూడెం గ్రామం లో పండుగ వాతావరణం చోటుసేసుకుంది

## మందకృష్ణ మాదిగకు శుభాకాంక్షలు తెలిపారు

**కుత్బుల్లాపూర్ - మే 2:(నవభూమి ప్రతినిధి)** నియోజక వర్గ దళిత సంఘాల ఐక్యవేదిక కమిటీ వారు మందకృష్ణ మాదిగ ని కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు కమిటీ ప్రధాన కార్యదర్శి అనుమకొండ ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ సుదీర్ఘమైన 30 సంవత్సరాల ఎస్సీ వర్గీకరణకై పోరాటం.

# ఐసిడిఎస్ ప్రైవేటీకరణ ఆపాలి

- అంగన్వాడి ఉద్యోగులను పర్మినెంట్ చేయాలి
- సీఐటీయూ మే 20న దేశ వ్యాప్త సమ్మె



**కొత్తగూడెం మే 2 నవభూమి ప్రతినిధి:** 29 కార్మిక చట్టాల అమలుకై మే 20న జరిగే దేశ వ్యాప్త సమ్మెలో అంగన్వాడీలు అందరు పాల్గొంటున్నారని తెలంగాణ అంగన్వాడి టీచర్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో ఐసిడిఎస్ జిల్లా అధికారులకు శుక్రవారం సమ్మె నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా అంగన్వాడీ జిల్లా కార్యదర్శి జి పద్మ మాట్లాడుతూ ఐసిడిఎస్ ప్రారంభమై 50 సంవత్సరాలు గడుస్తున్న ఐసీడీఎస్ ను సంస్థగతం చేయాలని సుప్రీంకోర్టు కాగు నివేదిక యూనిసెఫ్ తదితర జాతీయ అంతర్జాతీయ సంస్థలతో పాటు 45వ ఇండియన్ లేబర్ కాన్ఫరెన్స్ కూడా నిర్ణయం చేసింది ఐన కేంద్ర ప్రభుత్వం పట్టించుకోవడంలేదని కోర్టు తీర్పులను కూడా లెక్క చేయడం లేదన్నారు. పైగా ఈ పథకాన్ని మొత్తం వదిలించుకునే ప్రయత్నం చేస్తుంద ని ప్రైవేటీకరణలో భాగంగా ఐసిడిఎస్ నిర్వీర్యం చేస్తూ ఎన్ఇపి చట్టాన్ని తెచ్చి పీఎం శ్రీ మొబైల్స్ సెంటర్స్ తదితర విధానాలను ముందుకు తెచ్చి ఐసిడిఎస్ నిర్వీర్యం చేస్తుందన్నారు ఐసీడీఎస్ కు గత ప్రభుత్వం 90 శాతం నిధులు ఇస్తే బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన దగ్గర నుండి నిధులు తగ్గించిందని, నిధులు కేవలం 60 శాతం మాత్రమే రాష్ట్రాలకు చెల్లిస్తుందని ఐసిడిఎస్ అవసరాలకు అనుగుణంగా బడ్జెట్ పెంచడం లేదని ఈ చర్యలు ఐసిడిఎస్ నిర్వీర్యం చేయడం కాదా అని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం తక్షణమే ఐసిడిఎస్ కు నిధులు పెంచాలని పర్మినెంట్ చేయాలని కనీస వేతన 26,000 ఇవ్వాలని ఈఎస్ఐపీఎఫ్ ఉద్యోగ భద్రత కల్పించాలని అంగన్వాడీలకు ఎటువంటి సౌకర్యాలు లేకుండా చేయడానికి తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్ లు రద్దు చేయాలని పరాయోడి పాలనలో బ్రిటిష్ వారి కాలంలో కార్మికులు పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను యధావిధిగా అమలు చేయాలని ఈ డిమాండ్ పరిష్కారం కోసం మే 20న జరిగే దేశవ్యాప్త సమ్మెలో అంగన్వాడి టీచర్స్ హెల్పర్స్ అప్గ్రేడ్ అయిన టీచర్స్ అందరూ సమ్మెలో పాల్గొంటారని అన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు దొడ్డ రవి కుమార్,అబ్దుల్ నబీ సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కే సత్య అంగన్వాడి జిల్లా ఉపాధ్యక్షులు కళావతి శైలజ తదితరులు పాల్గొన్నారు

# పెద్దమ్మ తల్లికి ఘనంగా పంచామృతాభిషేకం







**పాల్వంచ టౌన్ మే 2 నవభూమి ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పాల్వంచ మండలం, కేశ్వాపురం-జగన్నాధపురం గ్రామంలో వెలిసియున్న శ్రీ కనకదుర్గ దేవస్థానం( పెద్దమ్మ గుడి) లో శుక్రవారం పురస్కరించుకొని దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎన్. రజనీకుమారి ఆదేశాల మేరకు అమ్మవారికి పంచ అమృతమలతో వైభవంగా అభిషేకము నిర్వహించారు. ముందుగా మేళతాళాలతో దేవస్థానం అర్చకులు, భక్తులు జన్మస్థలం వద్ద ఉన్న అమ్మవారికి పంచ అమృతాలు, పసుపు, కుంకుమ,గాజులు, హారతి సమర్పించి అనంతరం దేవాలయంలోని అమ్మవారి మూల విరాట్ కు పంచ అమృతాలతో అభిషేకం పంచ హారతులు, నివేదన, నీరాజన మంత్రపుష్పం తదితర పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు పూజలలో పాల్గొని తీర్థ ప్రసాదములు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో పాలకమండలి చైర్మన్ బాలినేని నాగేశ్వరరావు, ధర్మకర్తలు పెండ్లి రాంరెడ్డి, చెవుగాని పాపారావు, భక్తులు, అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.



పెద్దమ్మ తల్లి ని దర్శించుకున్న దేవాదాయ ధర్మాదాయ శాఖ ఉమ్మడి ఖమ్మం జిల్లా సహాయ కమిషనర్ ఎం. వీరస్వామి

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం, కేశ్వాపురం- జగన్నాధపురం గ్రామంలో వెలిసిన శ్రీ కనకదుర్గ దేవస్థానం ( పెద్దమ్మ గుడి)కి శుక్రవారం దేవాదాయ - ధర్మాదాయ శాఖ ఉమ్మడి ఖమ్మం జిల్లా సహాయ కమిషనర్ ఎం.వీరస్వామి కుటుంబ సమేతంగా శ్రీ అమ్మవారిని, శ్రీ స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజల అనంతరం వారికి దేవస్థాన అర్చకులు ఆశీర్వచనంతో పాటు అమ్మవారి శేష వస్త్ర ప్రసాదం అందజేశారు.

# భారతదేశ రక్షనార్థం నిర్వహిస్తున్న యాగం

**కొత్తగూడెం మే 2 నవభూమి ప్రతినిధి:** భారతదేశ రక్షనార్థం బ్రహ్మశ్రీ కొండవీటి దత్తాత్రేయశర్మ ఆధ్వర్యంలో కొత్తగూడెం ప్రగతినగర్ శివాలయంలో గత మూడు రోజులనుండి నిర్వహిస్తున్న శ్రీ సర్వరక్షాకర యాగంలో భాగంగా శుక్రవారం శత్రునాశక హెూమం యుద్ధ విజయంకర హెూమం పూర్ణహుతి హెూమం నిర్వహించారు. ఈ యాగం లో ఆలయ వ్యవస్థాపకులు మేరెడ్డి జనార్ధన రెడ్డి, శ్రీమద్దినేని వెంకటేస్వర్లు, పొత్తూరి రాఘవరావు, చింతకుంట్ల ప్రసాద్, నగేష్, హైమావతి, పుష్పలత, వానర సేన సభ్యులు, హనుమాన్ సేన సభ్యులు, విశ్వహిందూ పరిషత్ సభ్యులు భక్తులు పాల్గొని భారతదేశ రక్షనార్ధం పూజలు చేసి భారత సైనికులు ఆరోగ్యంతో ఉత్సాహంతో ఉండాలని ఉగ్రవాదులపై వారికి మద్దతుగా వున్నవారిపై చేయు యుద్ధంలో భారతదేశం



విజయం సాధించలని శివాలయంలో అందరూ పూజ హెూమాలు చేసారు

## ఖమ్మం శ్రీకృష్ణ ప్రసాద్ స్కూల్ విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణత - విద్యార్థులను అభినందించిన స్కూల్ చైర్ పర్సన్ నిష్ఠాశర్మ




**ఖమ్మం, క్రైం, నవభూమి, మే 2:** పదో తరగతి పరీక్ష ఫలితాల్లో వందశాతం ఉత్తీర్ణత సాధించిన శ్రీ కృష్ణ ప్రసాద్ మెమోరియల్ పోలీస్ సంక్షేమ ఉన్నత పాఠశాల విద్యార్థులను స్కూల్ చైర్ పర్సన్ నిష్టాశర్మ అభినందించారు. విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణంలో స్కూల్ ప్రిన్స

## నీట్ పరీక్ష కేంద్రాల వద్ద సెక్షన్ 163 బిఎన్ఎస్ఎస్ అమలు

### పటిష్టమైన పోలీస్ బందోబస్తు, పరిసరాలలో పోలీస్ పెట్రోలింగ్

### పోలీస్ కమిషనర్ సునీల్ దత్



**ఖమ్మం క్రైం, నవభూమి, మే 2:** ఈ నెల 4వ తేదిన ఖమ్మం కమిషనరేట్ పరిధిలో నిర్వహించే ఎన్టీఏ - నీటు (యూజి) -2025 పరీక్షల సందర్భంగా అయా పరీక్ష కేంద్రాల వద్ద మధ్యాహ్నం 12 గంటల నుండి రాత్రి 8:00 గంటల వరకు సెక్షన్ 163 బిఎన్ఎస్ఎస్ యాక్ట్ -2023 (భారతీయ నాగరిక్ సురక్షా సంహిత) అమలులో వుంటుందని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ నేపథ్యంలో పరీక్ష కేంద్రాలకు 200 మీటర్ల దూరం వరకు ఐదుగురికి మించి గుంపులుగా వుండరాదని సూచించారు. అదేవిధంగా ఏలాంటి సభలు, సమావేశాలు, ర్యాలీలకు, మైకులు, డిజేలతో ఊరేగింపులు, దర్నలు, ప్రచారాలు నిర్వహించరాదని పెర్కొన్నారు. పరీక్ష సమయంలో పరిసరాలలోని ఇంటర్నెట్ సెంటర్స్, జిరాక్స్ షాపులు, స్టేషనరీ దుకాణాలు మూసివేయాలని సూచించారు. పరిక్ష సమయంలో ఎటువంటి ఆటంకాలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా 163 సెక్షన్ అమలు చేస్తున్నట్లు పోలీస్ కమిషనర్ తెలిపారు. ఈ నేపథ్యంలో వివిధ వర్గాల ప్రజలు, రాజకీయ పార్టీలు, సంఘాల నాయకులు పోలీసులకు సహకరించాలని సూచించారు. అదేవిధంగా పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు తో పాటు ట్రాఫిక్ ఆంతరాయం కలగకుండా ట్రాఫిక్ పోలీసులు పకడ్బంది చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాలలో పోలీస్ పెట్రోలింగ్ పార్టీలను నియమించినట్లు తెలిపారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిఘా బృందాలు నియమించి సమాచారం సేకరించేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలున తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

**పరీక్ష కేంద్రాల వివరాలు..**

1) ఎస్ ఆర్ అండ్ బిజీఎన్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఇల్లందు రోడ్డు, ఖమ్మం.

2 ) ప్రభుత్వం హై స్కూల్, శాంతి నగర్, చర్చి కంపౌండ్, మిషన్ హాస్పిటల్ సమీపంలో, ఖమ్మం.

3) ప్రభుత్వ హై స్కూల్, ఎన్ఎస్పి కాలనీ, ఎన్ఎస్టి రోడ్, నిర్మల్ హృదయ్ స్కూల్ సమీపంలో, ఖమ్మం,

4) ప్రభుత్వం మహిళ డిగ్రీ కాలేజ్, రాధాకృష్ణ బ్లాక్, రైల్వే స్టేషన్, ఖమ్మం

5) యూనివర్సిటీ పిజి కాలేజ్, ఎన్టిఆర్ సర్కిల్, ఇల్లందు రోడ్డు, ఖమ్మం.

6) కేంద్రీయ విద్యాలయం, కరుణగిరి సమీపంలో, పోలేపల్లి, ఖమ్మం రూరల్

## పెండింగ్ పట్టాలను వెంటనే అర్హులకు అందజేయాలి

- రేషన్ కార్డుల జారీలో జాప్యం లేకుండా చూడాలి
- కుక్కలు,కోతుల సమస్య పరిష్కరించాలి
- మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి





**కొత్తగూడెం మే 2 నవభూమి ప్రతినిధి:** పెండింగ్‌లో ఉన్న జీ.వో 76 పట్టాలను వెంటనే అర్హులకు అందజేయాలని,36 వార్డుల్లో నిర్వహించిన గ్రామసభల్లో పేర్లు చదివిన ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులందరికీ మొదటి విడతలోనే వచ్చే విధంగా చూడాలని,రేషన్ కార్డుల జారీలో జాప్యం లేకుండా చూడాలని,వీధి కుక్కలు,కోతుల సమస్యలు తక్షణం పరిష్కరించాలని, వేసవి కాలం దృష్ట్యా పారిశుధ్య కార్మికుల పనివేళల్లో మార్పుల, పెండింగ్‌లో ఉన్న పారిశుధ్య, ట్రాలీ డ్రైవర్ల జీతాలను వెంటనే విడుదల చేయాలని, అభివృద్ధి పేరుట మున్సిపాలిటీ జరుగుతున్న జాప్యంపై తగు చర్యలు తీసుకోవాలని మున్సిపల్ మాజీ చైర్ చైర్పర్సన్ కాపు సీతాలక్ష్మి కోరారు.కొత్తగూడెం మున్సిపల్ కమిషనర్ సుజాత,తాహశీల్దార్ల పుల్లయ్యకు కాపు సీతాలక్ష్మి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ మాజీ కౌన్సిలర్లు శుక్రవారం వినతిపత్రాలు అందజేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కొత్తగూడెం మున్సిపాలిటీకి డీఎంఎఫ్ నిధుల కింద మంజూరైన కమ్యూనిటీ హాళ్ల నిర్మాణానికి అన్ని వార్డుల్లో శంకుస్థాపనలు సైతం పూర్తయ్యాయని, కానీ 2,6,35 వార్డుల్లో సింగరేణి అనుమతి తీసుకోకపోవడం మూలంగా కాంట్రాక్టర్లు పనులు ప్రారంభించలేదని, వెంటనే సింగరేణి అనుమతి తీసుకుని వాటిని త్వరితగతిన పూర్తిచేయాలన్నారు. 1985 నుంచి 2023 వరకు ఇంటి నెంబర్లు కలిగి ఉన్నవారికి ఎల్ఆర్ఎస్ ఫీజు లేకుండా అధికారులు అనుమతులు ఇవ్వడం జరిగిందని, ఈ సమస్యను పరిశీలించి జీవో నెం.76, 373 ప్రకారం పట్టాలు పొందిన వారికి ఎస్ఆర్ఎస్ ఫీజు లేకుండా అనుమతులు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. వార్డుల్లో ఏర్పాటు చేసిన గ్రామసభల్లో ఎంపిక చేసిన ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులందరికీ ఇండ్లు కేటాయించాలని తెలిపారు. కొత్తగూడెం మున్సిపల్ పరిధిలో విపరీతంగా వీధికుక్కలు, కోతలు సమస్య ఉందని, వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని, పెరుగుతున్న ఉష్ణోగ్రతలను దృష్టిలో పెట్టుకుని పారిశుధ్య కార్మికులకు వడబ్బుకు గురికాకుండా పనివేళల్లో మార్పులు చేయాలని, పారిశుధ్య కార్మికులకు, ట్రాలీ డ్రైవర్లకు పెండిరగ్ జీతాలను ఇచ్చే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. కొత్తగూడెం మున్సిపాల్టీ పరిధిలో అంతిమ రథయాత్ర వాహనమును ఉచితంగా బాధితులకు పంపించాలని, రాజీవ్ పార్క్ లైటింగ్, ఓపెన్ జిమ్, త్రాగు నీరు, టాయిలెట్స్ సౌకర్యాలు కల్పించాలన్నారు. సింగరేణి ప్రధాన ఆసుపత్రి సెంటర్ లో వాటర్ ఫౌంటేన్ ఔట్ పైపు లైన్ నిర్మాణ చేయించాలని, మధ్యలోనే నిలిచినపోయిన సింగరేణి ప్రధాన ఆసుపత్రి సెంటర్ నుండి 7 హిల్స్ ఎన్.టి.ఆర్.బొమ్మ వరకు రోడ్డుకు ఇరువైపుల రోడ్డు వెడల్పు పనులు త్వరగా పూర్తయ్యేలా చూడాలన్నారు.కొత్తగూడెం మున్సిపార్టీ పరిధిలో వార్డుకు రూ.లక్ష చొప్పున వాటర్ పైపు లైన్ కొరకు బోర్లు వేయించుటకు గత కౌన్సిల్‌లో తీర్మాణం చేయడం జరిగిందని, వేసవి కాలం నీటి ఎద్దడి ఎక్కువగా ఉన్న కారణం గా వార్డుకు కేటాయించిన పనులను వెంటనే పూర్తి చేసే వార్డు ప్రజలకు నీటి సమస్యలు లేకుండా చూడాలన్నారు. రూ.2 కోట్ల రూపాయలతో రెండు వైకుంందామాలు నిర్మించడం జరిగింది, కనీసం లైటింగ్, నీటి సౌకర్యములు లేకపోవడం, వెళ్ళేదారి సౌకర్యం కూడా లేకపోవడంతో నిరుపయోగంగా ఉన్నాయని, వైకుంఠరామాలకు పూర్తి సౌకర్యాలు కల్పించి ఉపయోగపడి విధంగా తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఎన్నికల హామీల భాగంగా కాంగ్రెస్ పార్టీ చెప్పిన కళ్యాణలక్ష్మి తో తులం బంగారం ఇచ్చేలా చూడాలన్నారు. వీధి వ్యాపారుల కోసం ఏర్పాటు చేసిన స్ట్రీట్ వెండర్స్ జోన్ నుఅందుబాటులోకి తీసుకురావాలని, నిర్లక్ష్యం చేయకుండా అధికారులు త్వరితగతిన ఈ ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ దామోదర్, మాజీ కౌన్సిలర్లు వేణుగోపాల్, ప్రసాద్, బండారి తదితరులు పాల్గొన్నారు.

## న్యాయ ధ్వజవాహకులుగా నిలబడండి

- జమాతే ఇస్లామి హింద్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఖాలీద్ ముబష్షిర్




**కొత్తగూడెం మే 2 నవభూమి ప్రతినిధి:** సృష్టికి సృష్టి కర్త అయిన దేవుడు ఒక్కడే. మానవులంతా పరస్పరం సోదరులని, సమాజం లో ప్రతి ఒక్కరు కలిసి మెలిసి జీవించేలా చూడాలని జమాతే ఇస్లామి హింద్ తెలంగాణా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఖాలీద్ ముబష్షిర్ అన్నారు. శుక్రవారం పోస్ట్ ఆఫీస్ సెంటర్ లోని మదుర బస్తీ లోని జమాతే ఇస్లామి హింద్ కార్యక్రమంలో జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సర్వమానవ సౌభ్రాతృత్వం సమానత్వం కోసం కులమతాలకు అతీతంగా, ఎలాంటి హెచ్చుతగ్గులు లేకుండా అందరికీ సమన్యాయం అందేలా కార్యకర్తలు న్యాయ ధ్వజ వాహకులుగా నిలవాలి అని కోరారు. సమాజం ఒక శరీరం లాంటిది. ఇందులో ఏ ఒక్కరికీ కష్టం నష్టం కలిగినా సమాజం అంతరి నష్టం కష్టం కలుగుతుంది అని అన్నారు. సమాజం లో న్యాయం, ధర్మం సమాన హక్కుల కోసం నిరంతరం పొరాడాలి అని అన్నారు.

రాష్ట్ర ఉపాధ్యక్షులు అబ్దుల్ మజీద్ షోహేబ్ మాట్లాడుతూ జమాతే ఇస్లామి హింద్ ఒక స్వచ్ఛంద ధార్మక సేవాసంస్థ అని, జమాతే ఇస్లామి హింద్ గత డెబ్బై ఐదు సంవత్సరాల నుండి కుల మత వర్గ వర్ణ వివక్షన లేకుండా సమాజం సేవ చేస్తూ సమాజం లో అందరు కలిసి మెలిసి జీవిస్తూ, శాంతి స్థాపనకు కృషి చేస్తుంది అని అన్నారు. కార్యకర్తలు అనుక్షణం సమాజ హితం కోసం పనిచేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో కార్యదర్శి నయీముద్దీన్, జిల్లా అధ్యక్షుడు ఫారూఖ్ యజ్దానీ, షరీఫ్, పట్టణ అధ్యక్షుడు జహంగీర్, అబ్దుల్ బాసిత్, షబ్బీర్ హుస్సేన్, ముజాహిద్, జిల్లా అధ్యక్షురాలు పర్వీన్ సుల్తానా, షేహనాజ్, ఏజాజ్, నస్రా, తదితరులు పాల్గొన్నారు

## కులగణనతో దేశంలో సామాజిక ఐక్యత బలపడుతుంది

**వనపర్తి మే 02(నవభూమి ప్రతినిధి):** భారతీయ జనతా పార్టీ వనపర్తి జిల్లా ఓ బి సి మోర్చా జిల్లా అధ్యక్షుడు ఎం రాఘవేందర్ గౌడ్ ఆధ్వర్యంలో బిజెపి జిల్లా అధ్యక్షులు దుప్పల్లి నారాయణ ముఖ్య అతిథిగా పెబ్బేరు పట్టణంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారికి పాలాభిషేకం చేయడం జరిగింది ఈ యొక్క కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ దేశవ్యాప్తంగా జనాభా లెక్కలతో పాటు కులగణనను చేపట్టాలని మోదీ సర్కారు కీలక నిర్ణయం తీసుకుంది. పారదర్శకతతో దేశవ్యాప్తంగా కులగణన చేయడం ద్వారా రాజకీయ ప్రయోజనాలకంటే సామాజిక అభివృద్ధికే పెద్దపీట వేస్తున్నట్టు ప్రకటించింది. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలు వారి స్వార్ధ రాజకీయ కారణాలతో కులాల లెక్కలు తీశాయి.ఇలాంటి వాటితో సమాజంలో సందేహాలు చాలా ఉంటాయి.కానీ మోడీ నేతృత్వంలోని బిజెపి ప్రభుత్వం దేశంలో సామాజిక ఐక్యత దెబ్బతినకుండా ఉండాలన్న లక్ష్యమే ధ్యేయంగా జరుగుతుంది

# సింగరేణి ఉద్యోగాల గనిగా మారాలి

## ■ నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పనే మా లక్ష్యం
## ■ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

**కొత్తగూడెం మే 2 నవభూమి ప్రతినిధి:** 13 దశాబ్దాల చరిత్ర ఉన్న సింగరేణి కాలరీస్ ఇక ముందు కూడా అభివృద్ధి పథంలో ముందుకు పోతూ కేవలం బొగ్గు గని గానే కాక వేల మందికి ఉపాధి చూపే ఉద్యోగాల గనిగా రూపుదిద్దుకోవాలని ఆ దిశగా కార్మికులు, అధికారులు సమష్టిగా కృషి చేయాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి,ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క కోరారు. మన ముందు తరాల వారు ఆరోగ్యంగా, ఆర్థికంగా బలమైన సింగరేణి సంస్థను మనకు అందించారని, మనం కూడా మన వారసులకు ఉజ్వల సింగరేణిని అందించకపోతే భావి తరాలకు తీరని నష్టం చేసిన వాళ్లం అవుతామని హెచ్చరించారు. సింగరేణి అభివృద్ధిలో కింది ఉద్యోగి నుంచి సీఎండీ వరకు అందరికీ సమాన బాధ్యత ఉంటుందని, సంస్థ ప్రయోజనాల దృష్ట్యా కఠినమైన నిబంధనలు అమలు చేస్తూ ముందుకెళ్లాలని స్పష్టం చేశారు. ఉద్యోగులకు కష్టంగా ఉంటుందని ఉదాసీనంగా వ్యవహరించడం వల్ల రాబోయే రోజుల్లో ఇబ్బందుల పాలవుతామని, నిబంధనలతో, శ్రమతో కూడిన అడుగులు వేయాలన్నారు.

మహాత్మా జ్యోతిరావ్ ఫూలే ప్రజా భవన్ లో శుక్రవారం సాయంత్రం ఆయన సింగరేణి కారుణ్య నియామకాల వయో పరిమితిని 35 ఏళ్ల నుంచి 40 ఏళ్లకు పెంచడం వల్ల లబ్ధి పొందిన వారసులకు ఉద్యోగ నియామక పత్రాలు అందించే కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. కారుణ్య ఉద్యోగాలలో గరిష్ట వయోపరిమితిని 35 నుంచి 40 సంవత్సరాలకు పెంచాలని కార్మికులు, కార్మిక సంఘాలు కోరిన ఎదుట దీనిపై తక్షణమే మానవతా దృక్పథంతో స్పందించి అంగీకరించామని, దీనివల్ల 35 సంవత్సరాల వయో పరిమితి దాటిన అనేక వందల మందికి ఉద్యోగాలు లభించే అదృష్టం దక్కిందన్నారు. నిరుద్యోగ యువతకు అవకాశాలు కల్పించడమే తమ లక్ష్యమన్నారు. సింగరేణి సంస్థ నేడు పోటీ మార్కెట్లో ఇతరులతో పోటీపడి నిలవాల్సిన పరిస్థితి ఉందని, కనుక సింగరేణి కార్మికులు ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించుకుంటూ పూర్తి పనిగంటలు పనిచేస్తూ కంపెనీని



కాపాడుకోవాలని భవిష్యత్తు తరాలకు దీనిని ఒక వారసత్వంగా అందించాలన్నారు. సింగరేణిని ఇతర రంగాల్లోకి, ఇతర రాష్ట్రాల్లోకి కూడా విస్తరిస్తున్నామని, ఈ ప్రణాళికలు విజయవంతం కావాలంటే ప్రతీ ఒక్కరూ శ్రమ శక్తిని చాటాలన్నారు. కొత్తగా ఉద్యోగంలో చేరిన సింగరేణి వారసులు తేలికపాటి ఉద్యోగం కోసం విఫల ప్రయత్నాలు చేయకుండా, ఇచ్చిన పనిని సమర్థంగా నిర్వహిస్తూ కంపెనీ అభివృద్ధికి తోడ్పడాలన్నారు. అదే సమయంలో తమ ప్రభుత్వం రాష్ట్రంలో నిరుద్యోగులకు పెద్ద ఎత్తున స్వయం ఉపాధి అవకాశాలు కల్పించాలన్న ఉద్దేశంతో 9 వేల కోట్ల రూపాయలతో చేపట్టిన రాజీవ్ యువ వికాసం పథకం లబ్ధిదారులకు రాష్ట్ర అవతరణ దినం జూన్ 2వ తేదీన పత్రాలను అందజేస్తున్నట్లు తెలిపారు. ఇది లక్షల మందికి ఉపాధి లభించే బృహత్ పథకంగా అమలు చేయనున్నట్టు తెలిపారు.

ఈ సందర్భంగా సింగరేణి వ్యాప్తంగా సడలించిన వయోపరిమితి ద్వారా కారుణ్య నియామకం పొందిన 21 మందికి ఉద్యోగ నియామక పత్రాలు అందజేశారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన సంస్థ సీఎండీ ఎన్.బలరామ్ మాట్లాడుతూ.. సంస్థ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని, దేశంలో ఎక్కడా లేనివిధంగా వయోపరిమితి సడలింపుకు అంగీకరించి, అనేక కుటుంబాల్లో వెలుగు నింపిన రాష్ట్ర ముఖ్యమంత్రి, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రికి, ప్రభుత్వానికి ఆయన ధన్యవాదాలు తెలియజేశారు. గుర్తింపు కార్మిక సంఘం జనరల్ సెక్రెటరీ రాజ్ కుమార్ మాట్లాడుతూ వయో



పరిమితిని 35 నుంచి 40 సంవత్సరాలకు పెంచడం ఒక సంచలనాత్మక నిర్ణయం అని, దీనిపై తాము రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. ఉద్యోగంలో చేరిన యువత కష్టపడి పనిచేస్తూ ఉన్నత శిఖరాలకు ఎదగాలని, గైర్హాజరీలకు పాల్పడవద్దని సూచించారు. ప్రాతినిధ్య కార్మిక సంఘం ఐఎన్టీయూసీ సెక్రెటరీ జనరల్ మరియు రాష్ట్ర కనీస వేతనాల సలహా సంఘం ఛైర్మన్ బి.జనక్ ప్రసాద్ మాట్లాడుతూ దేశం లో ఎక్కడాలేని విధంగా రాష్ట్ర ప్రభుత్వం కార్మిక సంక్షేమానికి సహకరిస్తుందని, కాంట్రాక్టు కార్మికులకు కూడా 5000 రూపాయల బోనస్ చెల్లించడం జరిగిందన్నారు. దేశంలో ఏ బొగ్గు సంస్థల్లో లేని విధంగా సింగరేణిలో వయో పరిమితిని 40 ఏళ్ల కు పెంచడం కూడా ఇక్కడ నే సాధ్యమైంది అన్నారు. గతంలో ఏ రాష్ట్ర ఇంధన శాఖ మంత్రి కృషి చేయనివిధంగా భట్టి విక్రమార్క సంస్థ అభివృద్ధికి పాటుపడుతున్నారన్నారు. ఆయన ఆధ్వర్యంలో రానున్న రోజుల్లో మరో ఆరు గనులు.. 20వేల మందికి ఉద్యోగాలు లభిస్తాయని ఆశిస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో డైరెక్టర్ (పి అండ్ పి, పర్సనల్) కె.వెంకటేశ్వర్లు, అధికారుల సంఘం అధ్యక్షులు లక్ష్మీపతి గౌడ్ ,జీఎం(పర్సనల్) ఐఆర్, పీఎం కవిత నాయుడు పాల్గొన్నారు.

# 5 నుండి 20 వరకు జిల్లాకు ఒక మండలంలో రెవెన్యూ సదస్సులు

## ■ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**కొత్తగూడెం మే 2 నవభూమి ప్రతినిధి:** భూ భారతి చట్టం రూల్స్ ప్రకారం ప్రజల నుండి వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖా మాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. శుక్రవారం హైదరాబాద్ నుంచి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు,సిసిఎల్ఏ కమీషనర్ నవీన్ మిట్టల్ లతో కలిసి భూ భారతి చట్టం రెవెన్యూ సదస్సులు,నీట్ ప్రవేశ పరీక్ష నిర్వహణ,ఇందిరమ్మ ఇండ్ల పై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఈ నెల 5 నుంచి మే 20 వరకు పైలట్ ప్రాజెక్టు జిల్లాలు మినహాయించి మిగిలిన జిల్లా లలో ఒక మండలాన్ని పైలట్ గా తీసుకొని గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించి భూ సమస్యల పై ప్రజల నుంచి దరఖాస్తులు తీసుకోవాలని మంత్రి సూచించారు. జూన్ 2 వరకు పైలట్ ప్రాజెక్ట్ క్రింద వచ్చిన దరఖాస్తులు పరిష్కారానికి కృషి చేయాలని మంత్రి తెలిపారు. పైలెట్ ప్రాజెక్టు కింద చేపట్టిన 4 మండలాల్లో రెవెన్యూ సదస్సుల్లో భూ సమస్యల పై ప్రజల నుంచి 12 వేల 759 దరఖాస్తులు వచ్చాయని అన్నారు. భవిష్యత్తులో జరిగే రాష్ట్రవ్యాప్త రెవెన్యూ సదస్సులు సుమారు 15 లక్షల దరఖాస్తులు వచ్చే అవకాశం ఉందని మంత్రి పేర్కొన్నారు. భూ భారతి చట్టంలో దరఖాస్తు చేసుకునే సమయంలో సరిగ్గా దరఖాస్తు నమోదు అయ్యేలా హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని అన్నారు. ప్రభుత్వ భూములలో పొజిషన్ ఉన్న రైతుల దరఖాస్తులు క్షుణ్ణంగా పరిశీలించాలని, భూమి లేని నిరుపేదలు పోజిషన్ లో ఉంటే వారికి పట్టాలు ఇచ్చేందుకు ముఖ్యమంత్రితో చర్చించి సానుకూలంగా నిర్ణయం తీసుకుంటామని మంత్రి తెలిపారు. పట్టాలు ఉండి పొజిషన్ లో లేని దరఖాస్తులను కూడా పరిశీలించాలని అన్నారు.హై కోర్టు నుంచి అనుమతి రాగానే సాధా బైనామా దరఖాస్తులు పరిష్కారం చేయాలని,దీనికి అవసరమైన కార్యాచరణ పూర్తి చేయాలని మంత్రి సూచించారు. భూ సర్వే కు సంబంధించిన సమస్యలు, ఆర్.ఎస్.ఆర్ ఎక్సస్ సమస్యలు పరిష్కరించాలని, భూ సేకరణ కింద ప్రభుత్వం సేకరించిన భూముల రికార్డులు అప్ డేట్ చేయాలని మంత్రి కలెక్టర్ లను ఆదేశించారు.మే నెల చివరి వరకు రెవెన్యూ సదస్సులు వచ్చిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి తప్పులు లేకుండా




పరిష్కారం చూపాలని మంత్రి పేర్కొన్నారు. గతంలో పంపిణీ చేసిన అసైన్డ్ భూముల పట్టాలు ఎవరైనా విక్రయిస్తే ముందు ఆ పట్టాలు రద్దు చేస్తున్నట్లు తెలిపారు. కొనుగోలు చేసిన వారు భూమి లేని నిరుపేద లైతే ప్రభుత్వం చర్చించి ఎంత భూమి క్రమబద్ధీకరించాలి అనే అంశంపై నిర్ణయం తీసుకుంటామని అన్నారు.అటవీ భూముల వివాదాల పరిష్కారానికి కూడా కృషి చేయాలని అన్నారు. నీట్ పరీక్ష కేంద్రాలను ముందుగా జిల్లా కలెక్టర్, పోలీస్ ఉన్నతాధికారులు స్వయంగా పరిశీలించి ఏర్పాట్లు పర్యవేక్షించాలని అన్నారు. పరీక్ష కేంద్రాలకు త్రాగు నీటి సరఫరా, పారిశుధ్య నిర్వహణ, ఓఆర్ఎస్ ప్యాకేట్లతో చిన్న మెడికల్ క్యాంపు, నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చూసుకోవాలని అన్నారు. సీసీ కెమెరాలు, అవసరమైన మేర పోలీస్ భద్రత కల్పించాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి అర్బన్ పీఎం ఆవాస్ యోజన కింద లక్షా 13 వేల ఇండ్లు మంజూరయ్యాయని, ప్రతి నియోజకవర్గ పరిధిలోని పట్టణ ప్రాంతాలలో కనీసం 500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయ్యేలా చూడాలని మంత్రి అన్నారు. పి.ఎం.ఎల్.ఏ పోర్టల్ లో లబ్ధిదారుల ధ్రువీకరణ ఆధార్ నెంబర్ లతో పూర్తి చేయాలని, దీని ద్వారా కేంద్ర ప్రభుత్వం నుంచి మనకు మొదటి విడత కింద 700 కోట్ల పైగా నిధులు వస్తాయని అన్నారు. 600 చదరపు గజాల కంటే ఎక్కువ విస్తీర్ణంలో నిర్మిస్తే మనకు కేంద్ర ప్రభుత్వం నిధులు రావని, లబ్ధిదారులకు వివరించి రెండవ దశలో 600 చదరపు గజాల లోపు కట్టేలా చూడాలని అన్నారు. పైలెట్ గ్రామాలలో మనం మంజూరు చేసిన 51 వేల ఇందిరమ్మ ఇండ్లలో ఇప్పటివరకు 10 వేల ఇంటి నిర్మాణాలు మాత్రమే ప్రారంభమయ్యాయని, 2019 ఇండ్లు బేస్మెంట్ పూర్తి



చేసుకుంటే ఇటీవలే లక్ష రూపాయలు విడుదల చేశామని, ఇంటి నిర్మాణాలలో పురోగతి రావాల్సిందేనని, కలెక్టర్లు హౌసింగ్ శాఖపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. హౌసింగ్ కోసం ప్రత్యేకంగా ప్రతి మండలానికి అసిస్టెంట్ ఇంజనీర్లను ప్రభుత్వం కేటాయిస్తుందని అన్నారు. ప్రతిరోజు ఇంచార్జి మంత్రులతో సమన్వయం చేస్తూ అర్హుల జాబితా ప్రకటించి ఇంటి నిర్మాణ పనులు ప్రారంభించాలని, మే 10వ తారీఖు లోపు పూర్తి స్థాయిలో ఇండ్లు గ్రౌండ్ చేయాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద వార్త పత్రికల్లో వచ్చే వ్యతిరేక వార్తలకు ఎప్పటికప్పుడు రిజెండర్ జారీ చేయాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతి వివరాలు ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో నమోదు చేయాలని, ప్రజలకు చెల్లింపులు సకాలంలో అందుతుందని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న ప్రధాన కార్యదర్శి కే రామ కృష్ణారావు మాట్లాడుతూ,భూ భారతి చట్టం పైలెట్ ప్రాజెక్టు కింద వచ్చిన దరఖాస్తులను చట్టం ప్రకారం పరిష్కరించాలని సూచించారు. అధికారులు అందుబాటులో ఉన్న సమయాన్ని దృష్టిలో ఉంచుకొని దరఖాస్తుల స్క్రూటినిని మార్గం సుగమం చేయాలని అన్నారు. జిల్లా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించి భూ భారతి సమస్యల పరిష్కారం చేపట్టాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల పరిశీలన పారదర్శకంగా నిర్వహిస్తున్నామని, క్షేత్రస్థాయిలో అధికారులు దరఖాస్తులు పరిశీలించి సంతకం చేయడం ద్వారానే లబ్ధిదారులను గుర్తింపు చేపడుతున్నామన్నారు. పేదలలో బహు పేద వారికి మాత్రమే లబ్ధి చేకూరేలా చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ వివరించారు. వీడియో సమావేశంలో ట్రైనీ కలెక్టర్ సౌరబ్ శర్మ,కొత్తగూడెం ఆర్డీవో మధు,హౌసింగ్ పీడీ శంకర్,సుజాతనగర్ తహసీల్దార్ తదితరులు పాల్గొన్నారు.